


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

ఆదివారం 8 మార్చి 2026

పేజీలు 8


# పింఛన్ మాఫియా డాన్‌కు మామూళ్లు

○ ఒంటిమిట్టలో పింఛన్ మాఫియా మరో కోణం వెలుగులోకి..! ○ వసూలు వసూలు వసూలు వసూలు పైసా వసూల్ వసూల్ రాజా

(పార్ట్ 2)

**మండల కేంద్రమైన ఒంటిమిట్ట మండలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చిన పెంఛన్ కూడా "నేనే ఇప్పించాను" అంటూ దందా పెంఛనుదారులను బెదిరిస్తున్న బ్రోకర్‌మనసు చంపుకుని మామూళ్లు ఇస్తున్న పెంఛన్ దారులుఇవ్వకపోతే రద్దు చేయిస్తా అధికారం మాదే అంటూ బెదిరింపులు చేస్తున్నట్లు సమాచారం**




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్;**
ఒంటిమిట్టలో పింఛన్ పేరుతో నడుస్తున్న అక్రమ దందాపై మరో సంచలన కోణం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహజంగానే మంజూరైన పింఛన్లను కూడా "నేనే ఇప్పించాను" అంటూ చెప్పుకుని లబ్ధిదారుల దగ్గర నుంచి నెలనెలా మామూళ్లు వసూలు చేస్తున్న ఘటన వెలుగుచూసింది. ముందుగా పింఛన్ ఇప్పిస్తానంటూ వేల రూపాయలు వసూలు చేస్తాడు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పింఛన్ వచ్చి నప్పటికీ డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒంటిమిట్ట మండల కేంద్రం సమీప పంచాయతీ పరిధిలో నివాసముం టున్న ఈ వ్యక్తి టిడిపి నాయకుడి నంటూ చెప్పు కుంటూ, వాస్తవానికి వైసీపీకి అనుకూలంగా వ్యవ హరిస్తూ పింఛన్ దారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. పింఛన్ రావాలంటే ముందుగా వేల రూపాయలు ఇవ్వాలని, పింఛన్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంజూరైన తరువాత ప్రతి నెలా కొంత మొత్తాన్ని మామూళ్లుగా ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నాడని బాధితులు వాపోతున్నారు.

నెలనెలా డబ్బులు ఇవ్వకపోతే తమ పింఛన్‌ను రద్దు చేయిస్తానని, అధికారంలో ఉన్నవారు తమవారేనని బెదిరింపులకు దిగుతున్నాడని, కొంతమంది పింఛన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి బలహీన వర్గాలపై ఈ విధంగా ఒత్తిడి తెచ్చి డబ్బులు వసూలు చేస్తున్నాడని గ్రామస్తులు మండిపడుతున్నారు. పింఛన్ ఆగిపోతుందేమో అనే భయంతో కొంత మంది లబ్ధిదారులు మనసు చంపుకుని ప్రతి నెలా మామూళ్లు ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే పింఛన్ పేరుతో వేల రూపాయలు కోల్పోయిన బాధితులు ఉండగా, ఇప్పుడు పింఛన్ వస్తున్న వారినీ మామూళ్ల పేరుతో వేధించడం

మిగతా 2లో

## మూర్ఛ కారణంగా 5వ తరగతి విద్యార్థి మృతి



### విద్యార్థి మృతి పట్ల వివరాలు సేకరించిన ఎంఈఓ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నడింపల్లె మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థికి మూర్ఛ రావడంతో మృతి చెందిన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నడింపల్లి వీధికి చెందిన షేక్ మహబూబ్ బాష, మహబూబ్ చాన్ ల కుమారుడు షేక్ మహమ్మద్ మస్తాన్ వలి పట్టణంలోని

మిగతా 2లో

## లబ్ధిదారులను మోసం చేసిన వారిపై కేసు నమోదు చేస్తాం

### లబ్ధిదారుల దగ్గర నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిన ఒక ఇల్లు కూడా పూర్తి చేయలేదు



మిగతా 2లో

**పులివెందుల మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారందరికీ పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం తో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడం జరిగింది. జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించేందుకు మెడికల్ కళాశాల నిర్మించిన కాంట్రాక్టర్లకు 16 వందల80 గృహాలుశ్రీవినాయక కంపెనీకి సంబంధించి 20 వేల74 ఇల్లు రాగ్రిడ్ కంపెనీకి సంబంధించి 4 వేల9 వందల12 గృహాలు కట్టించి ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. రెండు సంవత్సరాల కాలంలో

## ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో శనివారం ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. పీటీఎం రోడ్డులోని అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు రేషన్ షాపు కస్తూరిబా గాంధీ పాఠశాల, పలు అంగన్వాడి కేంద్రాలు, రేషన్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో మహిళలకు, పిల్లలకు ఇచ్చే గుడ్లు, పాలు, ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడీలలో భోజన నాణ్యత పై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత, రుచి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అభివృద్ధికి స్త్రీ శారీరక మానసిక దృఢత్వం మే ప్రధానం




రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం..

**కడప మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కడుప నగరం ఐఎంఏ హాల్ నందు బిజెపి కడప జిల్లా మోర్చా మహిళా అధ్యక్షురాలు ఎన్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచంలో మానవ అభివృద్ధి చెందాలంటేప్రధానంగా మహిళ మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మానవ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శనివారం మీ సందర్భంగా బిజెపి జిల్లా మోర్చా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని మహిళలందరూ మానసికంగా శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే కుటుంబంగానీ, పుట్టే బిడ్డలు కానీ ఆరోగ్యంగా సంతోషంగా ఉండగలరని వారు తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ దేవతలు ఉంటారని మన పురాణాల్లో ఉందన్నారు. భారతీయ సమాజంలో స్త్రీకి ప్రధాన పాత్ర ఉందని కుటుంబ పోషణ కొరకు అనేక విలువలను తల్లి నేర్పిస్తుందని, ఒక స్త్రీని పెళ్లి చేసుకోవాలంటే

మిగతా 2లో



## జగనన్న కాలనీలో పోలీసుల తనిఖీలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీలోని జగనన్న కాలనీలో మైదుకూరుసిఐ కె.రమణారెడ్డి ఆధ్వర్యంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో శనివారం తెల్లవారుజాము నుండి కార్డన్ సెర్చ్ నిర్వహించిన మైదుకూరు పోలీసులు. సిఐ రమణారెడ్డి జగనన్న కాలనీ ప్రజలతో మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.



## పింఛన్ మాఫియా డాన్‌కు మామూళ్లు (పార్ట్ 2)

ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. ఈ పింఛన్ మాఫియాపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే మోసపోయిన బాధితులు మరియు పింఛన్ దారులు కలిసి త్వరలోనే జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కేబుల్ వైర్ చోరీ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం ముద్దినేని వాండ్లపల్లె సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్ చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. శనివారం ఉదయం బోర్ల వద్దకు మోటర్లు ఆన్ చేయను వెళ్ళగా కేబుల్ వైర్ చోరీకి గురైనట్లు గుర్తించినట్లు రైతులు తెలిపారు. 20 వ్యవసాయ బోర్ల కేబుల్ వైరు దానితోపాటు గ్రామానికి త్రాగునీటి కోసం వేసిన స్కీం బోరు వైరుచోరీకిగురైనట్లు తెలిపారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందని ఒక్కరోజు మోటర్లు వేయకపోయినా పొలాలు ఆరి పారిపోయే పరిస్థితి ఉందని రైతులు తమబాధను వెలగెక్కారు. స్కీం బోర్ వైరు చోరీకి గురి కావడంతో గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. కేబుల్ వైరు చోరీకి పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించితమకున్యాయంచేయాలని రైతులు కోరారు. మండలవ్యాప్తంగా ప్రతిఏడాది కేబుల్ వైర్లు చోరీకి గురి అవుతూనే ఉన్నాయి.



## లబ్ధిదారులను మోసం చేసిన వారిపై కేసు నమోదు చేస్తాం

పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాల్సి ఉంది కానీ ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో హౌసింగ్ పీడీ రాజారత్నం శుక్రవారం పులివెందుల పోలీస్ స్టేషన్లో ఎస్సై తిమోతికి ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై శనివారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మురళి నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు విషయంలో కాంట్రాక్టర్లు కంపెనీలు మోసం చేశారని హౌసింగ్ పీడీ రాజారత్నం పోలీసులు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఇల్లు నిర్మించే కంపెనీలపైన కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు గృహాలకు మొత్తం 42 కోట్ల 72 లక్షల 49 రూపాయలు చెల్లించినారు అందులో స్టీల్కు 9 కోట్ల 27 లక్షల 77 వేల,319 రూపాయలు. ఇసుకకు ఒక కోటి 52 లక్షల 65 వేల126 రూపాయలు సిమెంటుకు 6 కోట్ల 26 లక్షల 77 వేల,26 రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఇన్ని కోట్లు డబ్బులు చెల్లించిన హౌసింగ్ లబ్ధిదారులకు ఒక ఇల్లు కూడా నిర్మించి ఇవ్వకపోవడం పట్ల హౌసింగ్ పీడీ ఫిర్యాదు మేరకు ఆయా కంపెనీలపై కేసు నమోదు చేస్తున్నామన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారుల నుంచి కూడా ఒక్కొక్క లబ్ధిదారుల దగ్గర నుంచి 35 వేల రూపాయలు కట్టించుకున్నారన్నారు. లబ్ధిదారుల దగ్గర నుంచి 9 కోట్ల 94 లక్షల 79 రూపాయలు డబ్బులు కట్టించుకోవడం జరిగింది అన్నారు. లబ్ధిదారులు కట్టిన డబ్బుల్లో కూడా రా గ్రిడ్ సంస్థకు మూడు కోట్ల 1 లక్ష,15 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. హౌసింగ్ పిడి రాజారత్నం ఫిర్యాదు మేరకు ఈ సమస్యలపై విచారించి కేసు నమోదు చేస్తామన్నారు

## మూర్ఛ కారణంగా 5వ తరగతి విద్యార్థి మృతి...

(మొదటి పేజీ తరువాయి)

నడింపల్లె మున్సిపల్ లో 5వ తరగతి చదువుతున్నాడు. ప్రతి రోజు లాగే విద్యార్థి శనివారం కూడా పాఠశాలకు వెళ్లాడు. అయితే మధ్యాహ్న భోజన సమయంలో ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా క్రింద పడిపోయాడు. కాగా విషయం తెలుసుకున్న హెడ్మాస్టర్ శంకర్ విద్యార్థి ముఖం పై నీల్లు చల్లడంతో పాటు, కాళ్లు చేతులకు మర్ధన చేసి తల్లి మహాబూబ్ చాన్ కు ఫోన్ ద్వారా విషయం చేరవేశారు. కాగా విషయం తెలుసుకున్న తల్లి వెంటనే పాఠశాలకు చేరుకుని కుమారున్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా అక్కడ డాక్టర్లు విద్యార్థిని పరీక్షించి చేసి అప్పటికే మరణించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థి తల్లి,టీచర్స్ బంధుమిత్రులు బోరున విలపించారు. తల్లి మాట్లాడుతూ తమ కుమారుడికి గతంలో అప్పుడప్పుడూ మూర్ఛ వస్తూ వుండేదని, అయితే ఇటీవల గత కొంత కాలంగా రావడం లేదని వివరించారు. విద్యార్థి మృతి చెందిన విషయమై ఎంఈఓ సావిత్రమ్మ పాఠశాల హెడ్ టీచర్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతి చెందిన విద్యార్థి ఇంటి వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థి గతంలో ఉన్న అనారోగ్య పరిస్థితి వివరాలను తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్ కు వెళ్లి విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ తో మాట్లాడి వివరాలు సేకరించారు. వివరాలను ఉన్నతాధి కారులకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. కాగా విద్యార్థి తండ్రి మహాబూబ్ బాష కువైట్లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కాగా విద్యార్థికి ఫిట్స్ వచ్చిన వెంటనే పాఠశాల హెడ్ చర్ వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉంటే బ్రతికి ఉండేవాడని పలువురు విద్యార్థి సంఘాల, ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

## మహిళ అభివృద్ధికి స్త్రీ శారీరక మానసిక దృఢత్వం మే ప్రధానం

అటూ ఏడు తరాలు ఇటు ఏడు తరాలు పరిశీలన చేసి మంచి చెడులు అలోచించి మంచి సంబంధాలను కుదురుస్తారని దానికి గల ప్రధాన కారణం పుట్టబోయే బిడ్డలు హార్మోన్ పరంగా, డీఎన్ఏ పరంగా ఆరోగ్యంగా ఉండడానికి చేసే గొప్ప కార్యమని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో స్త్రీ ఇంటి నుంచి బయటకు రావాలంటే అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని వాటిని ఎదుర్కోవడానికి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని ఆత్మహత్యలు సరైన పరిష్కారం కాదని తెలిపారు. స్త్రీలకు సర్వైవల్ క్యాన్సర్ రాకుండా ప్రధాని నరేంద్ర మోడీ 14 సంవత్సరాలు దాటిన స్త్రీలందరికి టీకాలను వేపిస్తున్నారు. స్త్రీలకు అవసరమైన పోషకాలు ప్రభుత్వ అందించాలని తెలిపారు. ప్రపంచంలో జరుగుతున్న మహిళలపై రేపులు, హత్యలు, వ్యభిచారాలు మానవ అక్రమ రవాణాలు మొదలగు వాటి పైన ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని వాటికోసం బలమైన చట్టాలు తేవాలని మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ప్రతి రాష్ట్రంలో కల్పించాలని స్త్రీలకు స్వేచ్ఛ స్వాతంత్రం లభించినప్పుడే మానవ మనుగడ అనేది సుఖశాంతులతో ఉంటుందని స్త్రీలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు శశిభూషణ్ రెడ్డి,చేకూరి శారదా, సుష్మ, జయలక్ష్మి,షకీలా బేగం , డాక్టర్లు కళ్యాణి ,రవికుమార్, బిజెపి నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎస్.కే బాషాకు ప్రతిష్టాత్మక ఉర్దూ పురస్కారం

**- లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో ప్రశంసా పత్రం,జ్ఞాపికతో ఘనసన్మానం - హాజరైన సమగ్ర శిక్ష ఏపిసి డాక్టర్ అనురాధ,డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహా రెడ్డి**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన మదనపల్లె ఉర్దూ కవి డాక్టర్ ఎస్.కే.బాషా (మాహిర్ జమాలి)ని ఉర్దూ పురస్కారంతో సత్కరించారు.ఇందులో భాగంగా రాయచోటిలోని జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో జరిగిన లాంగ్వేజ్ ఫెస్టివల్ లో వారికి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ అనురాధ, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహా రెడ్డిలు ప్రశంసా పత్రం,జ్ఞాపిక, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న డాక్టర్ ఎస్.కే.బాషా (మాహిర్




జమాలి)మాట్లాడుతూతానురెండున్నర దశాబ్దాలకుపైగా ఉర్దూ బాషా అభివృద్ధి కోసం తాను చేసిన కృషిని గుర్తించి,సన్మానించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఇలాంటి గుర్తింపు ఉర్దూ భాషాభివృద్ధికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు.తాను రెండు వేల సంవత్సరం నుండి ఉర్దూ బాషా అభివృద్ధి కోసం, ఉర్దూ లైబ్రరీల అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు ఆల్ ఇండియా ముషాయిరాలు, ఉర్దూ కవి సమ్మేళనాలునిర్వహించడంజరిగిందనిగుర్తు చేశారు. అంతేకాకుండాఉర్దూలో తాను అనేక కవితలు, పద్యాలు,గజల్స్,నజమ్స్‌రాయడం జరిగిందని గుర్తు చేశారు.రానున్న రోజుల్లో కూడా ఉర్దూ బాషా అభివృద్ధికోసంతనుప్రయత్నం కొనసాగిస్తామన్నారు.

## కౌమారుల ఆరోగ్యానికి ఆర్కేఎస్కే ఆసరా

**ఖాజీపేట మేజర్ న్యూస్ :** ఖాజీపేట మండలంలో రాష్ట్రీయ కిషోర్ స్వస్థ్య కార్యక్రమం (ఆర్కేఎస్కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల మరియు ఉర్దూ ఉన్నత పాఠశాలలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇలియ రాణి మాట్లాడుతూ కౌమార దశలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనతను నివారించడం, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం వంటి విషయాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అలాగే శుభ్రత పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు.కౌమార కౌన్సిలర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రీయ కిషోర్ స్వస్థ్య కార్యక్రమంలోని ఆరు ముఖ్య అంశాలైన పోషకాహారం మరియు రక్తహీనత నివారణ, అంటువ్యాధి కాని వ్యాధులు, మానసిక ఆరోగ్యం, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, గాయాలు మరియు హింస నివారణ, లైంగిక మరియు ప్రజనన ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు చదువు పద్ధతులపై సూచనలు ఇచ్చారు. చదవడం, మళ్లీ చూడడం, మళ్లీ చదవడం, చెప్పడం, గుర్తుంచుకోవడం, రాయడం వంటి పద్ధతులు పాటిస్తే పాఠ్యాంశాలు సులభంగా అర్థమై ఎక్కువకాలం గుర్తుండిపోతాయని తెలిపారు.మండల ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం మాట్లాడుతూ పరీక్షల గురించి విద్యార్థులకు ధైర్యం కల్పించారు. పరీక్షల్లో ఫెయిల్ అయినా నిరాశ చెందకూడదని, ఆత్మహత్య వంటి ప్రమాదకర ఆలోచనలకు లోనుకాకూడదని సూచించారు. పరీక్షలో విఫలం అవడం జీవితం మొత్తం విఫలమైందని కాదు, అది కేవలం ఒక దశ మాత్రమేనని చెప్పారు. తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో మళ్లీ ప్రయత్నిస్తే తప్పకుండా



విజయాన్ని సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ ఆఫీసర్ అరుణ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు శోభన్ బాబు, కృష్ణప్రియ, ఏఎన్ఎంలు లక్ష్మీ దేవి, ఉమా, ఎంఎల్‌హెచ్‌పి ప్రసన్నతోపాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన ముందస్తు వేడుకలు శనివారం కళాశాల ఉమెన్ సెల్ విభాగం మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలు సాధించినప్పుడే మహిళలకు సాధికారత లభిస్తుందని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన కారణం గానో లేక స్వాతంత్ర్యం లేకనో అప్పట్లో మహిళల పట్ల వివక్ష ఉండేదని, ప్రస్తుతం ప్రతి మహిళా విద్యను అందిపుచ్చుకుని అన్ని రం గాలలో పురుషులతో సమానంగా రానిస్తూ, ఆర్థిక పరమైన సహకారంతో కుటుంబంలో వెలుగులు నింపుతోందని, చిన్న చిన్న పొరపాట్లకు కుటుం బాలు చిన్నాభిన్నం అవుతున్నతరుణంలోన్యాయ స్థానాన్ని ఆశ్ర యిస్తూ ఉన్నారని, న్యాయ స్థానం సేవలను సద్వి నియోగం చేసుకొంటూ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి మహిళకు ఉందన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత గారు మాట్లాడుతూ విజయం సాధించిన వారిని స్పూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేయాలన్నారు. మహిళాసాధికారత సమన్వయకర్త డా. కె. విజయలక్ష్మిమాట్లాడుతూ ప్రతి మహిళా జీవితంలో ఎదురయ్యే కష్టాలను, బాధలను, అవమానాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నత శిఖరాలను చేరుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ పాల్గొని వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు అందజేశారు. తర్వాత ప్రిన్సిపల్ మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతవైస్‌ప్రిన్సిపల్‌బాలనారాయణ, ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి , పులివెందుల హరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

– వివరాలు వెల్లడించిన తాలూకా సీఐ కళా వెంకటరమణ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లెలో సంచలనం సృష్టించిన పూల దివాకర్ హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు. ఈ కేసులో పూల గణేష్, పి. సుబ్రహ్మణ్యం, మేకల మునికంఠేశ్వర ప్రసాదులను నిందితులుగా గుర్తించి శనివారం రిమాండుకు తరలించారు. ఈ మేరకు తాలూకా పోలీస్ స్టేషన్ నిందితులను అరెస్టు చూపి, సీఐ కళా వెంకట్రమణ మీడియాకు వివరాలు వెల్లడించారు. సీఐ కథనం మేరకు మదనపల్లె మండలం, వలస పల్లె పంచాయతీ అరవాండ్లపల్లెకు చెందిన లేట్ లక్ష్మీనారాయణ కుమారుడు పూల దివాకర్ (31) ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన పూల గణేష్‌కు, దివాకర్‌కు మధ్య కొంతకాలంగా పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 4వ తేదీ రాత్రి సమయంలో నిందితులు పథకం ప్రకారం దివాకర్‌నువలసపల్లెపంచాయతీపరిధిలోని హంద్రీ–నీవా కాలువ సమీపంలో ఉన్న బీడు భూమిలోకి తీసుకెళ్లి దారుణంగా హత్య చేశారు. ఆధారాలు దొరక్కుండా మృతదేహాన్ని అల్లనేరేడు చెట్ల పొదల్లో ఉన్న ఒక చిన్నగుంతలో పూడ్చిపెట్టి పరారయ్యారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణ అనంతరం ఇది పాత కక్షల వల్లజరిగిన హత్య కేసుగా నమోదు చేశారు. మదనపల్లె తాలూకా సీఐ ప్రత్యేక బృందం నిందితుల కోసం గాలింపు చేస్తుండగా శనివారం చీకలబైలు పంచాయతీ, బార్లపల్లె సమీ పంలోని శ్రీవృద్ధేశ్వరస్వామిదేవాలయం వద్ద నింది తులు ఉన్నట్లు సమాచారం అందడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాం డుకు తరలించారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసుసిబ్బందినిఉన్నతాధికారులు అభినందించారు.

# అటవీ సిబ్బందికి నూతన సర్వే విధానాలు, అటవీ అగ్ని నివారణపై అవగాహన శిక్షణ కార్యక్రమం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో కడప జిల్లాలో అటవీ సిబ్బందికి ఆధునిక సర్వే సాంకేతికతలు, వేసవి కాలంలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ శనివారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో అటవీ శాఖతో పాటు ఫైర్, సర్వే, డిపార్ట్‌మెంట్, అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల పరిరక్షణలో సర్వే ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆధునిక సర్వే సాంకేతిక పద్ధతులు, జీపీఎస్ ఆధారిత మ్యాపింగ్, డిజిటల్ డేటా సేకరణ వంటి అంశాలపై అటవీ సిబ్బందికి ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అటవీ అగ్ని ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం, నివారణ చర్యలు తీసుకోవడం, ఫీల్డ్ స్థాయిలో సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగాఅవగాహనకల్పించారు. అటవీ అగ్నిప్రమాదాల సమయంలో ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం ఎలా ఉండాలో, అటవీ ప్రాంతాల్లో పర్యవేక్షణను ఎలా బలోపేతం చేయాలో నిపుణులు సిబ్బందికి వివరించారు. అటవీ సంపదను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అటవీ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్‌బసివి రెడ్డి ,సర్వే డిపార్ట్‌మెంట్ శివ ప్రసాద్, బాలాజీఇతరఅధికారులుపాల్గొన్నారు, అటవీ శాఖకు సంబంధించిన ప్రొద్దుటూరు, బద్వేల్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇల్లూరు లక్ష్మయ్య సోమిశెట్టి వెంకటేశ్వర్లు కుడా చైర్మన్[ కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్] స్వాగతం పలికిన ఆర్యవైశ్యులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలోని ఆర్యవైశ్య సమాజంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. సాయంత్రం 4 గంటలకు ఆర్యవైశ్య మహాసభ కు పోటీ చేస్తున్న ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య మరియు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కుడా చైర్మన్( కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్) మన రైల్వే కోడూరు ఆర్యవైశ్యులను మన ఊరికి వచ్చి మన ఆర్యవైశ్య లందరిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా మన ఆర్యవైశ్య సంఘం వచ్చిన వారికి సత్కారం చేయడం జరిగినది. రైల్వే కోడూ రులోని ఆర్యవైశ్యులందరూ వ్యాపారాలు వదులుకొని ఈ ఆర్యవైశ్య మహాసభకు వచ్చి విజయవంతం చేసినందుకు మీ రైల్వే కోడూరు వారికి ధన్యవాదాలు తెలిపి నారు. అంతే కాకుండా ఆర్యవైశ్య గౌరవ సలహా సంఘం కొప్పరపునరసింహులు, మేడవెంకట సుబ్బయ్య, కామిశెట్టి పార్థసారథి . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల విజయకుమార్ ప్రధాన కార్యదర్శి కలవ మురళీధర్ ట్రెజరర్ పెడబల్లెసుబ్బారావు కమిటీసభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మత్తు పదాల ద్వారా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, నేడు యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్నారని రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్‌లో జిఆర్‌పి, ఆర్పిఎఫ్ పోలీసులు సంయుక్తంగా మత్తు పదార్థాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్ర మం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. సమాజాన్ని మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యమైన జీవితం గడపాలని ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో ఆర్పిఎఫ్, జిఆర్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో అనీమియా ముక్త భారత్ కార్యక్రమం

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సి ) పరిధిలో (ర్‌బి ఎస్ కే )కార్యక్రమం కింద అనీమియా ముక్త భారత్ (ఏఎంబి ) కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రంగనాథ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శిశువుల నుండి యువత వరకు రక్తహీనత సమస్యను తగ్గించి హీమోగ్లోబిన్ ( హెచ్ బి ) స్థాయిలను పెంచే లక్ష్యంతో పలు ఆరోగ్య చర్యలు చేపడుతున్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు ( ఏ డబ్ల్యు సి ), ఎంపీపీ పాఠశాలలు, జడ్‌పి హైస్కూల్స్, జూనియర్ కళాశాలలు ఇతర విద్యాసంస్థల్లో చదువుతున్న 0 నుండి 49 సంవత్సరాల లోపు పిల్లలు, యువత మరియు మహిళల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా రక్తహీనత నివారణ కోసం ఐరన్, ప్రోటీన్, పోషకాహారం తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇదే సందర్భంగా పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుల పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. మూగ–చెవిటి పిల్లలు, మానసిక వికలాంగులు (ఎం ర్ ), చూపు సమస్యలు ఉన్న వారు, క్లబ్ ఫుట్, క్లెఫ్ట్ ప్యాలెట్ వంటి జన్యుపరమైన లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి వారి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. తద్వారా వారికి అవసరమైన వైద్య సేవలు, శస్త్రచికిత్సలు మరియు ప్రత్యేక చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటు న్నారు. ఇటీవల గురువారం లింగాల పీహెచ్‌సీ పరిధిలోని లోపట్నూతల గ్రామంలో పాఠశాల సందర్శన సందర్భంగా టి. సాహితి (6 సంవత్సరాలు) అనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఆమె ఎంపీపీ స్కూల్‌లో మొదటి తరగతి చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు టి. ఆనందరావు మరియు టి. హేమలత. ఈ విద్యార్థిని ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తద్వారా పేద అవసరమైన కుటుంబాలకు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలుతీసుకుంటామనిచెప్పారు. ఈసందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రంగనాథ మాట్లాడు తూ మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిం చడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. పిల్లల్లో ఉన్న శారీరక లోపాలను త్వరగా గుర్తించి తగిన చికిత్స అందిస్తే వారి భవిష్యత్తుమెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, తల్లిదండ్రులుసహకరించాలనిఆయన తెలిపారు.

## CHANGE OF SURNAME

I, CHINTAKUNTA MUNEER AHAMMAD S/o. CHINTAKUNTA SHAIK KHAJA MODIN R/o. D.No. 15`824, Zinna Road, Proddatur, Kadapa Dist., A.P., I have change my Son Surname CHINTAKUNTA SHAIK MOHAMMAD FAHEEM (Old Name) to SHAIK MOHAMMAD FAHEEM(New Name). Henceforth I May called as SHAIK MOHAMMAD FAHEEM.

## CHANGE OF SURNAME, NAME

I, CHINTAKUNTA MUNEER AHAMMAD S/o. CHINTAKUNTA SHAIK KHAJA MODIN R/o. D.No. 15`824, Zinna Road, Proddatur, Kadapa Dist., A.P., I have change my Daughter Surname, Name CHINTAKUNTA SHAIK MISHA FAYHA (Old Name) to SHAIK MISHA FAYHA(New Name). Henceforth I May called as SHAIK MISHA FAYHA.

# మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

- ఫ్రూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలకు - సత్కారం
- చట్టాలపై అవగాహనతో మహిళలు ముందుకు రావాలి
- ఫ్రూ జాతీయ చైర్మన్ కాసల కోనయ్య..



**కడప మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (ఫ్రూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం కడప నగరంలోని యుటిఎఫ్ భవనంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కడప జిల్లా ఫ్రూ చైర్మన్ పోతురాజు లోకేష్ అధ్యక్షత వహించగా, సంఘం వ్యవస్థాపకుడు మరియు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు, రిటైర్డ్ తహసీల్దార్ భారతి, డాక్టర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత, రాధిక షాపింగ్ మాల్ యజమానురాలు రాధిక, ఉపాధ్యాయురాలు సులోచనరాణి,అంగన్వాడీటీచర్‌గంగావతి, సోనియా నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ భార్గవి, ఐసిడిఎస్ అధికారులు సునీత, సునీత రాజులు తదితర మహిళలను కాసల కోనయ్య చేతుల మీదుగా శాలువా కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు, అలాగే సోనియా నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు, కార్యక్రమం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కాసల కోనయ్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు, ప్రతి కుటుంబం, ప్రతి సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల సాధికారత అత్యంత అవసరమని తెలిపారు, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను నిరూపిస్తున్నారని పేర్కొన్నారు, సమాజంలో మహిళల శ్రమ, త్యాగం మరియు వారి గొప్పతనాన్ని గుర్తించే ఒక గొప్ప సందర్భం స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, సృష్టిలో స్త్రీ ప్రాధాన్యత గురించి మహిళ లేని సమాజాన్ని మనం ఊహించలేము, అంటూ తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యాపారశీ, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు, అదేవిధంగా మహిళల కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక చట్టాలు, రక్షణ నిబంధనలు మరియు హక్కుల గురించి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆయన సూచించారు, మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగితే సమాజంలో మరింత గౌరవం, సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు, సమాజంలో మంచి పేరు సంపాదించాలంటే మహిళలు విద్య, సేవ, నైతిక విలువలతో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు, మహిళలు ఎదిగితేనే కుటుంబం,సమాజం,దేశంఅభివృద్ధి చెందుతుంధన్నారు,ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, మహిళల అభివృద్ధి కోసం ఫ్రూ సంస్థ ఎప్పటికీ కట్టుబడిపనిచేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కడప ఫ్రూ చైర్మన్ పోతురాజు లోకేష్, కడప మహిళా చైర్‌పర్సన్ శిల్ప రెడ్డితో పాటు,స్టేట్ రీజనల్ చైర్మన్లు సురేష్ బాబు, రాఘవ, సుబ్బరామయ్య, రవికుమార్, సుధాకర్, శివప్రసాద్, చంద్రాయుడు రామకృష్ణ, జాకీర్ హుస్సేన్, గౌస్ మొహిద్దిన్, సుబ్బలక్ష్మి ఫ్రూ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థినిలు పలువురు మహిళలు పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మెడికల్ ఆఫీసర్ డి.సుమధుర



**మైదుకూరు మేజర్‌న్యూస్** :మైదుకూరు మండలం జీ.వి సత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డి.సుమధుర పాల్గొని ముఖ్యంగా రేపటి తరం మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారతదేశం యొక్క సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ విలువలు మరియు క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదువుకొని విద్య, ఉద్యోగ వ్యాపార మరియు రాజకీయ రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ల్లోని 10 మంది మహిళ ఉపాధ్యాయ ఉద్యోగులను శాలువా, మెమొంటో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శేషారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, అమ్మ సేవా సమితి నిర్వాహకులు వాగ్దాదం శివశంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు పాల్గొన్నారు.



# హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయంలో రాచమల్లు వారి ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పెన్నానది తీరాన వున్న హనుమత్ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో నూతన వధువరులైన రాచమల్లు కృష్ణ కావ్య, వినీత్ రెడ్డిలతో కలిసి శనివారం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామేశ్వరంలో వెలసిన హనుమత్ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, నూతన జంటతో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, రాజుపాలెం మండల సీనియర్ నాయకులు వెలవలి శేఖర్ రెడ్డి, రాచమల్లు యూత్ ఫోర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

- సీఐ విశ్వనాథ్ రెడ్డి
- 23 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణ ,నేర నియంత్రణ అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని స్థానిక సీఐ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో మెగా కార్డెన్ సెర్చ్ ను నిర్వహించారు. సిఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఐదుగురు ఎస్ఐలు సిబ్బందితో ఉదయం నుంచి కార్డెన్ సెర్చ్ తనిఖీలు చేశారు. సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యతని అన్నారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారంతీసుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఆర్ సి పత్రాలను కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందన్నారు. వాహనాలపై జరిమాణాలు ఉన్నట్లయితే ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. ప్రజలు నేరాల నియంత్రణ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవితం గడపాలన్నారు.సమస్యలుంటే డయల్ 100కు కాల్ చేయాలని , సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్‌లకు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగ మురళి, మధుసూదన్ రెడ్డి, మంజునాథ్, కొండాపురం, మైలవరం ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వికాస్ హైస్కూల్లో ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ డే

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఐటిఐ సర్కిల్ దగ్గర ఉన్న వికాస్ స్కూల్‌లో ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు ఫ్రూట్స్ మరియు వెజిటల్ వేషధారణలో పాల్గొన్నారు. పిల్లలు ఫ్రూట్స్ మరియు వెజిటబుల్స్ లో ఉన్న న్యూట్రియంట్స్ ను వివరించడం తల్లి తండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండంట్ వికాస్ హరి మాట్లాడుతూ పిల్లలకు ఆహారం మీద అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ప్రీప్రైమరీ విద్యార్థులతో ఫ్రూట్స్ మరియు వెజిటబుల్స్ డే నిర్వహిస్తామని అలాగే పిల్లలకు వాటి ప్రాముఖ్యత ను వివరిస్తూ ప్రతి రోజు ఫ్రూట్స్ తినడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ హమీద్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేఓఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** స్థానిక సి.కె. దిన్నె మండల పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దివ్య, టీసీఎస్ అసోసియేట్ కన్సల్టెంట్ శిరీష హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళల సాధికారత, నాయకత్వ లక్షణాలు మరియు వృత్తి అభివృద్ధి గురించి వారు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలోకళాశాలచీఫ్‌ప్యాట్రన్ లిఖిత (కరస్పాండెంట్) మాట్లాడుతూ మహిళలకు విద్య, ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సిద్ధేశ్వర రావు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తుచేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. నిర్వహించిన వివిధపోటీలలోవిజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనివేడుకలనువిజయవంతంగా నిర్వహించారు.



# మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా మహిళా దినోత్సవం

▪ విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు శ్యామల ఎస్.కుందర్ ▪ హాజరైన మిట్స్ ఛాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు శనివారం మహిళా దినోత్సవ వేడుకులను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూఢిల్లీ,జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు శ్యామల ఎస్.కుందర్ పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ముఖ్య అతిథి శ్యామల ఎస్.కుందర్,మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరిలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని,కుటుంబాల నిర్మాణం నుండి దేశ నాయకత్వం వరకు శాస్త్రం,క్రీడలు అనేక రంగాలలో మహిళలు గొప్ప విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ,సుష్మా స్వరాజ్,కల్పనా చావ్లా,పి.వి.సింధు వంటి మహిళలు ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. మహిళా సాధికారత అంటే ఆధిపత్యం కాదు,సమానత్వమని,విద్య,ఉపాధి మరియు గౌరవంలో సమాన అవకాశాలు ఉండాలని,మహిళలు ఎదిగితే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భారత సంస్కృతిలో మహిళలను దేవతలుగా భావిస్తూ సరస్వతి,లక్ష్మీ,దుర్గా దేవుళ్లను ఆరాధిసా్తమని, మహిళల శక్తి సమాజ పురోగతికి అత్యంత అవసరమన్నారు. మిట్స్ యూనివర్సిటీ నందు గల 90.8 ఎఫ్ఎమ్ రేడియో స్టేషన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధ్యాపకులకు మరియు విద్యార్థినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు ఉన్నత విద్యలో మహిళల శాతం 25 శాతానికి కూడా చేరుకోలేదని,అయితే ప్రస్తుతం అది 40 నుండి 45 శాతం వరకు పెరిగిందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా,కెనడా వంటి దేశాల్లో ఉన్నత విద్యలో మహిళల శాతం 60 శాతానికిపైగా ఉందన్నారు. ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని,అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల పాల్గొనడం 50 శాతానికి పైగా ఉంటుందని,కానీ భారతదేశంలో మాత్రం అది ప్రస్తుతం సుమారు 27 శాతం మాత్రమే ఉందని తెలిపారు. మహిళల ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొనడం 40 నుండి 45 శాతం వరకు పెరిగితే భారతదేశం ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తిగా ఎదగగలదన్నారు. మిట్స్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న అనేక మంది మహిళా విద్యార్థులు విజయవంతమైన కెరీర్‌ను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేకాకుండా,కేరళ రాష్ట్రానికి చెందిన అనేక మంది మహిళలు ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ రంగంలో విశేష సేవలు అందిస్తూ దేశానికి మంచి పేరు తీసుకొస్తున్నారన్నారు. సేవాభావంతో పనిచేస్తే సమాజంలో గౌరవం,ప్రతిష్ఠ,ఆర్థిక స్థిరత్వం అన్నీ లభిస్తాయని,మహిళల ఆశయాలు,కృషి నాయకత్వం ద్వారానేదేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇందులోభాగంగానిర్వహించిన పోటీల లో గెలుపొందిన వారికి బహుమతులు సర్టిఫికెట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో ప్రోఛాన్సులర్ ఎన్.ద్వారకానాథ్, వైస్‌ఛాన్సలర్ డాక్టర్‌సి యువ రాజ్, డీన్–స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీరెడ్డి, సీనియర్‌మేనేజర్ – ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయలక్ష్మీ,కో–ఆర్డినేటర్‌డాక్టర్‌షణ్ముగ ప్రియా, మహిళాఅధ్యాపకులువిద్యార్థినులు పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గమ్మ గ్రామోత్సవం

– భక్తి శ్రద్ధలతో శ్రీదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక సాయినగర్‌లో వెలసిన శ్రీదుర్గమ్మ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. శనివారం భక్తి శ్రద్ధలతో సింహావాహన, ధ్వజ, శిఖర, కలశ ప్రతిష్ట, పంచలోహా విగ్రహా చరప్రతిష్ట మహోత్సవాలను కొనసాగించారు. వేద పండితుల నేతృత్వంలో వివిధ విశేష పూజలు, హోమాలు, మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం చివరి రోజు సందర్భంగా శ్రీదుర్గమ్మ విగ్రహా ప్రతిష్ట, శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం జరుగుతుందని అర్చకులు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : ఎర్రగుంట్ల మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలోని సభ భవనంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు సభ్యులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి కృష్ణ, జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య లతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేసుకోండి

జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని సోంపల్లి,వేపూరికోట, దేవలచెరువు గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ వేరుశనగ పంటలను పరిశీలించారు. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంటను ఈ–క్రాప్ లో నమోదు చేసుకోవాలని,అలా చేస్తేనే ప్రభుత్వ సబ్సిడీలు అందుతాయని సూచించారు. అనంతరం అగ్రికల్చర్ ల్యాబ్ లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి స్రవంతి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# కలలు కనండి.. సాధనతో సాధించుకోండి

లయన్ డాక్టర్ విజయకుమార్



**రాజంపేట,మేజర్‌న్యూస్**; శనివారం స్థానిక ప్రభుత్వ హై స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పరీక్ష మెటీరియల్ విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్న లయన్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సాధనతో మంచి మార్కులు సాధించుకొని ఉన్నత స్థితి కి చేరుకోవచ్చని మేమంతా అలా వచ్చిన వాళ్ళమే అని అన్నారు. దాతలు అతిగారి కృష్ణ, వేంగిపురం వాసు, వెంకటసుబ్బయ్య ల సహకారంతో రాజంపేట లోని అన్ని పాఠశాలలకు ఈ పరీక్ష మెటీరియల్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ సింగంశెట్టి కృష్ణకుమార్, కోశాధికారి సుబ్బనరసింహ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు,డాక్టర్ దగ్గుపాటి నవీన్, మాజీ అధ్యక్షులు గీతాంజలిఅధినేతరమణ,షేక్ అబ్దుల్లా,పేరము వెంకట సుబ్బయ్య, సంగరాజు నరసింహరాజు, రాజశేఖర్ నాయక్, హెడ్ మాస్టర్ శివరామి రెడ్డి ఈ కార్యక్రమంలోపాల్గొనిస్ఫూర్తిదాయకప్రసంగాన్నివిద్యార్థినీ విద్యార్థులకు అందించారు.

# నరసింహ స్వామి అమ్మ వారి నేత్రాలకు తాకిన సూర్య కిరణాలు



వైభవంగా పాల్గుణ మాసం అభిషేక పూజా కార్యక్రమాలు..

**బద్వేల్ మేజర్‌న్యూస్** : స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అమ్మ వారి నేత్రా లకు సూర్య కిరణాలు తాకాయని ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. అనంతరం వైభవంగా పాల్గుణ మాసం అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పాల్గుణ మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునే హోమం, స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,స్వామి అమ్మ వారికి నేత్రముకు సూర్య కిరణాలు తాకినవి వచ్చిన భక్తులు అ విధముగాతాకిన సూర్య కిరణాల కాంతిలో చూస్తు ఉంటే మాకు చూడటానికి రెండు కళ్ళు చాలటం లేదు అని మనసుకు చాలా సంతోషం గా ఉన్నది అని ఈ దర్శనం వలన మా జన్మ ధన్యం అయినది అని కొనియాడారు అలాగే మేము ప్రతి వారము స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ,నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెర వేరుతూ ఉన్నాయి తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందిచి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు వీఆర్ఏ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగునాగేషం,పలువురు రాజకీయ ప్రముఖులు స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొనిస్వామి వారిని దర్శించుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# విద్యతోనే మెరుగైన సమాజం

**రాజంపేట,మేజర్‌న్యూస్**; విద్యతోనే మెరుగైన సమాజం సాధ్యం కాగలదని రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం మోహన్ రెడ్డి,సెంట్రల్‌సిఈఓఅనిత,అకడమిక్ ఇంచార్జ్ హబీబ్ తెలిపారు. పట్టణంలోని రాజు హై స్కూల్ మెయిన్ బ్రాంచ్ లో శనివారం కాన్విశేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటిమడుగు రఘు రామరాజు, మోహన్ రెడ్డి, అనిత, హబీబ్ మాట్లాడారు. రాజు విద్యా సంస్థల్లో ప్రాథమిక విద్య నుంచేవిద్యార్థులకుఅభ్యాసనసామర్థ్యాలను పెంపొందిం చుకుంటూ వస్తామని, అందువల్ల తమ విద్యా సంస్థల్లో ప్రాథమిక విద్య నుంచి చదివే విద్యార్థులు పై తరగతులకు వచ్చాక ఎలాంటి పోటీపరీక్షల్లో అయినా ప్రతిభ చూపుతూ ర్యాంకులు సాధిస్తారని తెలిపారు. తలిదండ్రులుకూడాతమ పిల్లలకు ప్రాథ మిక విద్య నుంచే మెరుగైన వైద్య అందించాలనితెలిపారు. అప్పుడే పిల్లలు తల్లిదండ్రుల కలనుసాకారంచేయగలరనితెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు చంద్రకళ, నాగమణి, నాగజ్యోతి,రాజేశ్వరి,అపర్ణ,ఫర్హానా,సోనీ పాల్గొన్నారు.



# రంజాన్ మాసం సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా శనివారం దాదాపు 50 మంది దివ్యాంగుల కుటుంబాలకు మరియు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ లో రంజాన్ తోఫా ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, సాదక్ సైకిల్ మార్ట్ అధినేత సాదక్ ఒక్కొక్క కిట్టు దివ్యాంగులకు అందజేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు ముస్లిం ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్పమనసుతో ఆలోచించి దివ్యంగుల కుటుంబాలకు చేయూత 50మంది కుటుంబాలకుసాదక్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు వారికి ఎంతోఉపయోగపడతాయని షాకీర్అభిప్రాయంవ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఇటువంటికార్యక్రమాలుచేపట్టాలనిరంజాన్మాసంపండుగ బాగాజరుపుకోవాలని సాధక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిరుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకిషోర్, ఇమామ్‌హుస్సేన్, చాంద్‌బాషా,జాకీర్ దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** 115 వఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందుల మున్సిపాలిటీలోని కె.వెలమవారిపల్లివార్డు సచివాలయంలో శనివారం ముందస్తు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.సచివాలయ ఇన్చార్జి అడ్మిన్ కె.నాగలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలోమహిళాఉద్యోగులసేవలను కొనియాడారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్యదర్శులు ఎస్.పర్వీన్ బేగం (మహిళా సంక్షేమ కార్యదర్శి), దుస్స లక్ష్మి (హెల్త్ సెక్రటరీ)మరియు బండి లక్ష్మి దేవి (శానిటరీ కార్యదర్శి)లను సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి,కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళాఉద్యోగుల పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మున్సిపల్ అధికారులు ఆర్వో ా.మాన్సుమ్ బాషా, డిఈకిరణ్‌కుమార్,సుబ్రహ్మణ్యం,ఏపిఎండి.ఆంజనేయులుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితోపాటు సచివాలయ సిబ్బందిజి.గణేష్,ఎస్.బాబు, ఎస్. అబుల్ రవూఫ్ పాల్గొని మహిళా ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

# క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరానికి స్పందన




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డు సమీపంలో ఉన్న శరణ్య రెడ్డి హాస్పిటల్ లో అనంతపురం జిల్లా కిమ్స్ సవేరా వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. వైడి శిబిరంలో 3000 రూపాయలు విలువగల 170 పాప్ స్మెయ ర్ గర్భసంచి క్యాన్సర్. పరీక్షలు అలాగే 3,500విలువగల 170 మామోగ్రఫి రొమ్ము క్యాన్సర్ పరీక్షలు రెండు వందల పైగా అల్ట్రా సౌండ్ చెస్ట్ ఎక్రే పరీక్షలు రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యురాలు శరణ్య రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్యాంపులు గతంలో పులివెందుల ప్రాంతంలో ఎప్పుడు నిర్వ హించలేదన్నారు ఈఅవకాశాన్ని ప్రజలందరూఉపయోగించుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాబోవు కాలంలో మరిన్ని క్యాన్సర్ వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు ప్రజలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో డాక్టర్ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు



# నిరుపేదలకు రక్షణ కవచం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం

- బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** నిరుపేదలకు ఆరోగ్య రక్షణ కవచం లా కాపాడేది సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అనిబద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి తెలిపా రు.బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని పలువురికి బద్వేల్ నియోజకవర్గం టిడిపిఇంచార్జ్ రితీష్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక టిడిపి కార్యాలయము నందు శనివారం పలు రకాల ఆరోగ్య పరంగా సమస్యలు ఎదుర్కొన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు 35,81,514/ రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. ఆపథకం ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమంది లక్షలాది రూపాయలు వెచించలేని నిరుపేదలకు సీఎంరిలీఫ్ ఫండ్ చాలావరకు వైద్య చికిత్సలుసద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఘనంగా జాతీయ లైన్ మెన్ దినోత్సవం

## ముఖ్యఅతిథిగా ఈ ఈ ప్రసాద్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తుపంపిణీ సంస్థ ఏపీ ఎస్పీడీసీఎల్ జాతీయ లైన్మెన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక కరెంట్ ఆఫీస్ ఆవరణలో ఉన్న విద్యుత్తు ప్రజా కళా వేదిక వద్ద శనివారం జాతీయలైన్మెన్ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ ఈ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా నిర్వహిం చడం చాలా సంతోషకరమని ముఖ్యంగా ఫీల్డ్‌లో లైన్మెన్లు నిరంతరం అహర్నిశలు కష్టపడుతూ 24 గంటలు స్వచ్ఛమైన కరెంటును ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇవ్వడం జరుగుతుందని చాలా సంతోషకరమని ఆలాగే ప్రతి ఒక్క లైన్మెన్ కూడా విధులు నిర్వహిం చేటప్పుడు కచ్చితంగా సేఫ్టీ పరికరాలుఉపయోగించుకొని తగు జాగ్రత్తలు తీసుకొని అలాగే ఎల్ సి తీసుకున్నప్పుడు ఒకటికి రెండుసార్లు ఫీడర్ చెక్ చేసుకుని సప్లై ఉన్నదా లేదా అని సమాచారం తెలిసిన తర్వాతే పోల్ ఎక్కి పనిచేయాలని ఈనియమా న్ని కచ్చితంగా ప్రతి ఒక్కరు పాటించవలసినదిగా తెలిపారు. అనంతరం పులివెందుల డివిజన్ సంబంధించి 2026 సంవత్సరం బెస్ట్ లైన్మెన్లుగా ఆనంద్ రెడ్డి, బాబావల్లి, బాల నరసింహులు, వేణుగోపాల్ లకు ప్రసాద్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏఈలు రమేష్ రెడ్డి, రమేష్ , వేణుగోపాల్, సబ్ ఇంజనీర్లు, లైనింగ్, ఇన్స్పెక్టర్లు ,లైన్మెన్లు, ఏఎల్ఎం, జేఎల్ఎంలో, ఈఆర్ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడపలో విద్యార్థులకు మహిళల భద్రత, బాలల హక్కులపై అవగాహన



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి ఆదేశాల మేరకు వైఎస్సార్ కడప జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల భాగంగా శనివారం కడప నగరంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్ బ్రాంచ్4లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు పిఓసిఎస్ఓ చట్టం, బాల్య వివాహాల నివారణ, మహిళల హెల్ప్ లైన్, చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు వన్ స్టాప్ సెంటర్ అందించే సేవలపై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లా వన్ స్టాప్ సెంటర్‌కు చెందిన కేస్ వర్కర్ శ్రీమతి జె. మానస మరియు పారా మెడికల్ స్టాఫ్ శ్రీమతి అశ్వని మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పిసిపిఎన్‌డిటి చట్టం, అలాగే బాలలపై జరిగే లైంగిక దాడులను నిరోధించేందుకు అమల్లో ఉన్న పిఓసిఎస్ఓ చట్టం గురించి వివరిం చారు. బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, పిల్లలు ఉపయోగించుకునేందుకు ఉమెన్ హెల్ప్ లైన్ (181), చైల్డ్ హెల్ప్ లైన్ (1098) సేవలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. హింసకు గురైన మహిళలకు వన్‌స్టాప్‌సెంటర్ ద్వారా న్యాయ సహా యం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ తాత్కాలిక ఆశ్ర యంవంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మహిళల భద్రత, బాలల హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన పెంపొందించబడింది. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బరామ రాజు పాల్గొన్నారు.



# ఆపరేషన్"వజ్రప్రహార్"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్



**మైదుకూరు మేజర్‌న్యూస్:** కడపఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో, మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి ఆద్వర్యములో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో శనివారం మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డు లోని జగనన్న కాలనీ లో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 85 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా:

1.మొత్తం 100 మంది వ్యక్తులను తనిఖీ చేశారు 2.50 వాహనాలను తనిఖీ చేశారు3.సరైన పత్రాలు లేని 5 మోటర్ సైకిళ్ళు మరియు 2 ఆటోలు వాహనాలను గుర్తించారు 4.మొత్తం 7 (2+3+4 వీలర్) వాహనాలను సీజ్ చేశారు. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ 'ఈగల్' టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగాపోరాడాలనిప్రతిజ్ఞచేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తినిపూర్తిగాఅరికట్టేదిశగా "ఆపరేషన్ వజ్ర ప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతోడ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.



# దళిత యువకులవి ముమ్మాటికి హత్యే...

■ సిట్ వెంటనే ఏర్పాటు చేసి విచారణవేగవంతం చేయాలి ■ రిలే నిరాహార దీక్ష చేస్తున్న మాదిగ బిడ్డలకు సంఘీభావం తెలిపిన ఉభయ తెలుగు రాష్ట్రాల న్యాయవాదులు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** : బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన దళితుల జంట హత్యల నేపథ్యంలో కేసు నీరు కారుస్తున్న తరుణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి నేడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ మాదిగ న్యాయవాదులు దీక్ష శిబిరాన్ని సందర్శించారు సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయవాది జతీయ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం మాట్లాడుతూ గత నెల 5వ తారీఖున బ్రహ్మంగారిమఠం మండలంలోని ముడుమాల గ్రామంలో సతీష్ గుండాపురం గ్రామానికి చెందిన ఓబులేష్ దళిత యువకుల అనుమానాస్పద రీతిలో మరణిస్తే వాటికి సంబంధించినటువంటి కేసు ఇప్పటికి ఎటువంటి కొలిక్కి తీసుకురాలేని పరిస్థితి నెలకొని ఉందని మా నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రధాన న్యాయ వాదులు శనివారం బ్రహ్మంగారిమఠం మండలం పర్యటించారు యువకులు మరణించిన ప్రదేశాన్ని పరిశీలించి వాస్తవాలను అవగాహన చేసుకుని అనంతరం మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ అంశం పైన న్యాయపరమైన అంశాలు దృష్టిలో ఉంచుకొని కేసును ఎలా ముందుకు తీసుకొని పోవాలో ప్రభుత్వం సీట్ ఏర్పాటు చేసే విధంగా మా న్యాయవాదులు ఒత్తిడి తీసుకొచ్చి సిట్ ఆధారితంగా దర్యాప్తు చేసే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నా మన్నారు. ప్రమాదవశాత్తుమృతికాదని ముమ్మాటికి హత్యగానే భావించి పరిశీలనకు రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్వీరదాసువెంకటరత్నంజాతీయ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బైరపాక జయకర్ తెలంగాణ బార్ కౌన్సిలింగ్ మెంబర్ డాక్టర్ వైకే విశ్వనాధ్ మాదిగ ఎమ్మెస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొండేపూడి ఉదయ్ కుమార్ కాకినాడ పుల్లయ్య నంద్యాల శేషయ్య కడప మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గురవయ్య తదితరులు ఉన్నారు

# సోషల్ మీడియా వినియోగంపై సమతుల్య విధానం అవసరం

పుస్తకావిష్కరణ సభలో ఆర్జేడీ కె. శామ్యూల్ వెల్లడి



**రాయచోటి ప్రతినిధి మేజర్న్యూస్:** సోషల్ మీడియా వినియోగం పిల్లల మానసిక ఆరోగ్యం, విద్యా ఫలితాలు, ప్రవర్తనపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్నందున వారి భద్రతను పరిరక్షించే సమతుల్య విధానం అవసరమని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె. శామ్యూల్ పేర్కొన్నారు. శనివారంఉదయంరాయచోటిలోనిఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి రచించిన 16 ఏళ్లలోపు చిన్నారుల సోషల్ మీడియా వినియోగం నియంత్రణ అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో చౌకైన డేటా సేవలు, స్మార్ట్ఫోన్ల విస్తరణ కారణంగా చిన్నారుల సోషల్ మీడియా వినియోగంగణనీయంగా పెరిగిందన్నారు. డిజిటల్ ప్రపంచం చిన్నారులకు విద్యా అవకా శాలు, సృజనాత్మకత అభివృద్ధి, ప్రపంచంతో అనుసంధానం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, అదే సమయంలో మానసిక ఆరోగ్యం, సైబర్ భద్రత, డిజిటల్ వ్యసనం వంటి అనేక సవాళ్లను కూడా తీసుకొస్తోందన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారుల సోషల్ మీడియా వినియోగాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 16 ఏళ్లలోపు చిన్నారులు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు అవసరమైన సమగ్ర విధాన వ్యవస్థను రచయిత మడితాటి నరసింహారెడ్డి తన పుస్తకంలో స్పష్టంగా వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మడితాటి నరసింహారెడ్డిని ప్రత్యేకంగా అభినందిం చారు. అనంతరంపుస్తకరచయిత మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ఆన్లైన్ భద్రతపై జరుగుతున్న చర్చలకు ఈ పుస్తకం అర్థవంతమైన దిశానిర్దేశం అందించి, భద్రతతో కూడిన, బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణ నిర్మాణానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం, జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రాజు, ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ



**కలసపాడు మేజర్న్యూస్** : అంతర్జాతీయ మహిళాదినోత్సవం(మార్చి,08,2026) సందర్భంగా కలసపాడు విద్యా సంస్థలద్వారా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధంగావున్న. కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలసపాడు మండల కేంద్రంలోని బాలికల, బాబర ప్రభుత్వ ఉన్నత పాఠశాలదిన మరియు కస్తూర్బా ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ౹ాఖ విద్యా సంస్థల చైర్మన్ అఫ్రోజో షేక్ ప్రాయోజకత్వంలో, సి.ఎ. షేక్ హెచ్ క్ హెచ్ ఎం. ఖాద్రీ, కళాశాల ప్రిన్సిపాత వి.శ్రీని -వాసులు,ఏ.ఓపి.పి.వెంకటరెడ్డి,కె. జయరామిరెడ్డి, పి.రవి -ప్రతాపరెడ్డి రైటింగ్ ప్యాడ్స్ అందించారు. ఈ సందర్భంలు జు. రామాపురం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మెర్సీ మెర్సిమాలిని మాలిని కలసపాడులోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రమూర్తి, యాదవ్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, కస్తూర్బా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెడ్డి జ్యోతి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

■ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సరస్వతి,కార్యదర్శిగా ప్రకాష్ నాయుడు ■ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర కార్యదర్శి చామంచుల మల్లిక



**మదనపల్లె,మేజర్న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ కార్యదర్శి చామంచుల మల్లిక నియామక పత్రాలను అందజేశారు. అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే.సరస్వతి,కార్యదర్శిగా కలిశం ప్రకాష్ నాయుడు,మదనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా చెన్నమ్మ,కార్యదర్శిగా ఎస్ .జయప్రకాష్,పీలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్,కార్యదర్శిగా సాంబశివ, మదనపల్లె మండల ప్రధాన కార్యదర్శిగా రెడ్డెప్ప, కార్యదర్శిగా అమానుల్లా,వాయల్పాడు మండలం ప్రధాన కార్యదర్శిగా నాగరాజు,కార్యదర్శిగా వెంకటేష్,కె.వి పల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మహేష్ కుమార్,కార్యదర్శిగా మహేంద్ర బాబు, పీలేరు మండల ప్రధాన కార్యదర్శిగా ఎం.రెడ్డి సుందర్,కలికిరి మండల ప్రధాన కార్యదర్శిగా జబ్బార్,కార్యదర్శిగా షావలి,గుర్రంకొండ మండల ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చామంచుల మల్లికా మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందజేయడం జరిగింద న్నారు. జిల్లా కమిటీకి ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూతమకుఅప్పగించినబాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి జిల్లాలో బీసీ సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం,వారి శ్రేయస్సుకై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో బీసీలను ఏకతాటి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవులు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి చామంచుల మల్లికకు ,సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా మన్నారు. తమ అప్పగించడం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని,మాపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని,అన్నమయ్య జిల్లాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి మేజర్న్యూస్:** రాయుడు నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిమ్మనపల్లిమండలం గంగాపురం పల్లి వాస్తవ్యులు బి రెడ్డమ్మ ఆర్థిక సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ శ్యామ్ తెలియజేశారు. అనంతరం దాత బి రెడ్డమ్మ మాట్లాడుతూ దివంగత బి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం ఈరోజు పిల్లలకు మంచి సేవా కార్యక్రమాలను చేయాలని ఉద్దేశ్యంతో లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి స్కూలుకు క్రీడా దుస్తులు అందించడం జరిగిందని తెలియజేశారు పిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలని మంచి చదువులు చదువుకోవాలని ఎప్పుడూ తల్లిదండ్రులను గురువులనుగౌరవించాలనితెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి మాట్లాడుతూ లయన్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు రాయచోటి నియోజకవర్గంలో చాలా సేవా కార్యక్రమాలు చేస్తు న్నారని ఆ భాగంగా మా స్కూల్ కూడా ఈరోజు ఇంత మంచి కార్యక్రమం చేయడం సంతోష్ కరమైన విషయం అని లయన్ క్లబ్ వారిని ఆదర్శం తీసుకొని దాతలు ముందుకు వచ్చి మంచి సేవ కార్యక్రమాలు చేయాలని వారికి తెలియజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులులయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి సభ్యులు లయన్ ఎస్ రామాంజనేయరెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు

# మహిళా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

– ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వేంపల్లె మేజర్న్యూస్:** మహిళలకు సంబంధించిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డా.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రాచీన కాలంలో స్త్రీలను విలాస వస్తువుగా చూసేవారని, ఆధునిక కాలంలో వివక్షతో చూసేవారని, ఆ అసమానతలతో స్త్రీలు, పురుషులు సమానమే అని జర్మనీలో వచ్చిన విప్లవమే మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్నిజరుపుకుంటారన్నారు. అలాగే వివిధ మహిళా అధ్యాపకులు మహిళా దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వవైద్యులు డా.ప్రైస్టిల్లా, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.మల్లేశ్వరమ్మ,కిరణ్మయి, షేక్ రేష్మా, ఓబుల్ రెడ్డి, రామకృష్ణ, మాధవరావు, షఫివుద్దీన్, సుధాకర్, రాజారెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత పెంచే లక్ష్యంతో నో బ్యాక్ డే

– హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి

**వేంపల్లె మేజర్న్యూస్:** విద్యార్థులపై పుస్తకాల భారాన్ని తగ్గించి, సృజనాత్మకతను పెంచే లక్ష్యంతో ప్రతి శనివారం నోబ్యాక్ డే కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించినట్లు స్థానిక జడ్పీబాలురఉన్నతపాఠశాల హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి అన్నారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక ఉల్లాసం, వీరిలో సృజనాత్మకతపెంపొందడం,బడికిహాజరుశాతంపెరగడంవంటివి ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూటన్, ఏపిజె కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి శాస్త్రజ్ఞుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. అలాగే వీరి యొక్కగొప్పతనాన్ని,శాస్త్రసాంకేతికరంగంలోచూపిన ప్రతిభను ఉపాధ్యాయులు వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైరాబాను, సునీత పాల్గొన్నారు.



# మిట్స్‌లో జాతీయస్థాయి సాంకేతిక సింపోజియం సీటా - 2026



### హాజరైన ఆరన్ సైంటిఫిక్ కంపెనీ సిఈఓ డాక్టర్ నంద కిషోర్ నాయిని

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు శనివారం అమెరికన్ సొసైటీ సివిల్ ఇంజనీర్స్ (ఏ.ఎస్.సీ.ఈ) మిట్స్ స్టూడెంట్స్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం సీటా - 2026ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లెకు చెందిన ఆరన్ సైంటిఫిక్ కంపెనీ, సిఈఓ డాక్టర్ నంద కిషోర్ నాయిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ప్రముఖ ఇంజనీర్ అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ అభివృద్ధిలో చేసిన విశేష సేవలను కొనియాడారు. ప్రకృతి నుండి ప్రేరణ పొందుతూ ఇంజినీరింగ్‌లో కొత్త పరిష్కారాలను ఎలా రూపొందించవచ్చో వివరించారు. భవిష్యత్తులో సివిల్ ఇంజనీరింగ్ రంగంలో రాబోయే సాంకేతిక ఆవిష్కరణల గురించి మాటా ్లడుతూస్వయంగాపగుళ్లనయం చేసుకునే కాంక్రీట్ మరియు భవనాల్లో పర్యావరణానికి అనుకూలమైన విద్యుత్ వినియోగం తక్కువగా ఉండి,పర్యావరణానికి హాని చేయని,శక్తిని ఆదా చేసే విధంగా పనిచేసే ఎయిర్ కండిషనింగ్ పద్ధతుల వంటి సాంకేతికతలు భవిష్యత్తు నిర్మాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞాన రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి,శాస్త్రీయంగా రూపకల్పన చేయబడిన నిర్మాణాలు, వంతెనలు, రహదారులు,నీటి పారుదల వ్యవస్థలు,పట్టణ ప్రణాళిక ఇవన్నీ సివిల్ ఇంజనీరింగ్ రంగానికి చెందినవన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సివిల్ ఇంజనీర్లు భవిష్యత్తు అవసరాలను తీర్చగల మౌలిక నిర్మాణాలను రూపొందిస్తున్నారని,డిజిటల్ టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం) వంటి నూతన సాంకేతికతలు సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని మరింత సమర్థవంతంగా మార్చాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో,ఆటో క్యాడ్ డ్రాయింగ్ మరియు వెబ్ డిజైనింగ్ ఈవెంట్‌లలో పాల్గొనడానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్ -స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్‌దీపాంకర్‌రాయ్,విభాగాధిపతిడాక్టర్ విజయ కుమార్ నటేశన్,కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇమ్రాన్ కుటాగుళ్ల,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరం : ఏఎస్ఐ శంకర్ నాయక్



### మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మైనర్లు వాహనాలు నడపడంచట్టరీత్యానేరమనిఏఎస్ఐ శంకర్ నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ,చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్ మరియు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. మైనర్ డ్రైవింగ్ కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కేసులు నమోదు అవుతాయని అది వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని తెలిపారు. లైసెన్స్ ఉన్న వారే ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగాహెల్మెట్‌ధరించి వాహనాలు నడపాలని సూచించారు. అదేవిధంగా సైబర్‌నేరాలపై కూడావిద్యార్థులకు,ప్రజలకుఅవగాహన కల్పించారు.

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు శక్తివంతులు
- సమాజ అభివృద్ధికి మహిళలే బలమైన ఆధారం
- ప్రిన్సిపల్ సలీం భాషా



**కడప మేజర్‌న్యూస్ :** కడపలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఎన్ఎస్‌ఎస్ మరియు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలిపారు, ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,మహిళలు ఎంతో శక్తివంతులు, ధైర్యవంతులు, ఓర్పు సహనం గల ప్రతిభావంతులని ఆయన కొనియాడారు, కుటుంబాన్ని చక్కదిద్దడంలోనే కాకుండా సమాజ సేవలో కూడా మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాకుండా తమ వంతు బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు, మహిళలను గౌరవించడం, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి పురుషుని బాధ్యత అన్నారు, మహిళలు గౌరవింపబడిన చోట సమాజం కూడా గౌరవంగా, గొప్పగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు, మహిళలు ఆరోగ్యంగా, ఆనందంగా, గౌరవంగా జీవిస్తూ శక్తివంతంగా ఎదగాలని ఆకాంక్షించారు, అలాగే విద్యార్థినులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలనుసాధించాలనిప్రోత్సహించారు, కళాశాలలో మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినుల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రిన్సిపల్ తెలిపారు, సమావేశం అనంతరం కళాశాలలోనిమహిళాఅధ్యాపకులు విద్యార్థినులకు మహిళా దినోత్సవ జ్ఞాపికలను అందజేశారు, ముం దస్తు వేడుకలలో భాగంగా మహిళలందరికీ వివిధ ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్‌చేతులమీదుగాబహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గురువిరెడ్డి, మదన్మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శచీదేవి, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ వై. నాగరత్నమ్మతో పాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు..

# అచ్చనపల్లెలో లేగ దూడల ప్రదర్శన



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం అచ్చనపల్లెగ్రామంలో పశుసంవర్ధక శాఖ,జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.ఎ. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు ఆడ లేగదూడల పెంపకం, పోషణ మరియు యాజమాన్య విధానాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. లేగదూడలకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తగిన మోతాదులో త్రాగించడంతో పాటు వాటి ఆహారంలో పోషకాహార విలువలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. దూడలు మట్టి తినకుండా ఉండేందుకు మినరల్ మిక్చర్, బెల్లం మరియు ఇతర పోషక మూలకా లతో తయారు చేసిన మినరల్ మిక్చర్ ఇటుకలను తాడుతో వేలాడదీసి దూడలు ప్రతిరోజూ నాలుకతో నాకే విధంగా రైతులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి డాక్టర్ రాజ తిమ్మారెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భదారణ చేయడం వల్ల ఎక్కువగా ఆడ దూడలు పుడతాయని తెలిపారు. ఈ విధానంతో మేలు జాతి దూడలు పుట్టి తక్కువ కాలంలోనే గేదెలుగా ఎదిగి మంచి పాల ఉత్పత్తికి దోహదపడతాయని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భదారణకు ఒక్క ఎదసూది ధర రూ.150 మాత్రమేనని తెలిపారు. ఇకపై గేదెలకు ప్రధానంగా లింగనిర్ధారిత వీర్యాన్నే సరఫరా చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు మేలు జాతి గేదెల అభివృద్ధి, పాల ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. లేగదూడల పోటీల్లో బి. సుబ్బారెడ్డి మొదటి బహుమతిగా 5 లీటర్ల పాల క్యాన్, సి. సుభద్ర రెండవ బహుమతిగా 3 లీటర్ల పాల క్యాన్, వి. రామచంద్ర రెడ్డి మూడవ బహుమతిగా 2 లీటర్ల పాల క్యాన్ అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ఇతర రైతులకు కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.ఎ. శ్రీనివాసులు, జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ ఉప సంచాలకులు డాక్టర్ రాజ తిమ్మారెడ్డి, కడప జిల్లా ఉపసంచాలకులుడాక్టర్‌జి. శ్రీనివాసులు, ప్రాంతీయ పశువైద్యాధికారి సహాయ సంచాలకులు డాక్టర్ ఐ. మురళి, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. లక్ష్మయ్య, పశువైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# పులివెందుల అర్బన్ సీఐగా శ్రీరాములు

### అర్బన్ సిఐగా పనిచేస్తున్న సీతారాం రెడ్డి పులివెందుల రూరల్ సీఐగా బదిలీ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల అర్బన్ సిఐగా పనిచేస్తున్న సీతారామిరెడ్డిని పులివెందుల రూరల్ సిఐగా బదిలీ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల అర్బన్ సీఐగా కర్నూల్ డిటిసిలో పని చేస్తున్న శ్రీరాములను పులివెందుల సిఐ గా బదిలీ చేశారు. శ్రీరాములు 2007 బ్యాచ్ ఎస్సైగా నియమితులయ్యారు. ఇటీవలనే ఆయన ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐగా పనిచేస్తూ కర్నూలు డిటిసికి బదిలీపై వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో శ్రీరాములను పులివెందుల అర్బన్ సిఐ గా కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాములు తన విధి నిర్వహణలో ముక్కు సూటిగా వ్యవహరిస్తూ, పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ముఖ్యంగా వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అర్బన్ సిఐ గా నియమించడం పట్ల పోలీసు వర్గాల్లోనే చర్చనీయాచమైంది.

# వ్యక్తి కనబడుటలేదు



**పులివెందుల మేజర్ న్యూస్:** పై ఫోటోలోని 52 సంవత్సరాల వి. మహేష్ బాబు అనే వ్యక్తి ఈరోజు మధ్యాహ్నం దాదాపు మూడు గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటిలోని సీసీ కెమెరాలు పరిశీలించగా మధ్యాహ్నం దాదాపు రెండు గంటల 56 నిమిషాల ప్రాంతంలో ఇల్లు విడిచి బయటికి వెళుతున్నట్లు రికార్డు అయి ఉంది. మతిమరుపు అలాగే మతిస్థిమితం లేనందున సదరు వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయి వేంపల్లి బస్సు ఎక్కినట్లు సమాచారం (ఫోన్ కాల్ సంభాషణ ఆధారంగా). ఇంటి నుండి వెళ్లిపోయే సమయానికి తెల్ల చొక్కా ముదురురంగు ఫాంట్ ధరించి ఉన్నాడు. వేంపల్లి, గండి లేదా పులివెందుల తదితర ప్రాంతాలలో ఎవరికైనా పై ఫోటోలోని వ్యక్తి కనిపిస్తే దయచేసి క్రింద తెలియజేసిన నంబర్లకు కాల్ చేయగలరు. సునీల్ సోదరుడు 9440894595 9908051001

# రేపటి నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

### - సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచనలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఈనెల 9వ తేదీ అనగా సోమవారం నుండి 13వతేదీవరకుబి.కొత్తకోటమండలం,గట్టు,తుమ్మనగుంట సచివాల యాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిఅబ్దుల్‌షుకూర్,మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వర ఆచారిలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు,ప్రజలు ఆధార్ అప్డేషన్/తప్పులు సవరించుకోవచ్చునన్నారు. విద్యార్థులు,ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేస్తోందన్నారు. ఐదురోజులపాటు జరిగే ఈ క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ట్రిపుల్ ఐటీ విద్యార్థుల విశేష ప్రతిభ

### - విద్యార్థుల పట్ల డైరెక్టర్ హర్షం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి చెందిన విద్యార్థులు వికసిత భారత్ యువత పార్లమెంట్-2026 పోటిల్లో విశేష ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు దస్తగిరి బాషా ప్రథమ స్థానంలో నిలిచి రూ.3 వేలు నగదును పొందారు. కంభగిరి స్వామి ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 2 వేలు నగదు పొందినట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు వెల్లడించారు. అలాగే లక్ష్మిసిందూర, వెన్నెల, జయంత్, నజీర్ అహ్మద్, పంచెటి సంధ్య జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విశిష్టమైన విజయాలు సొంతం చేసుకోవాలని డైరెక్టర్ ఆకాంక్షించారు. ట్రిపుల్ ఐటీ అధికారి డా.కోనప్ప పర్యవేక్షణలో విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, అసోసియేట్ డీన్ నవీన్ తదితరులు విద్యార్థులను ప్రోత్సాహం అందించారు.



# మహిళా సాధికారత, సమానత్వం, నాయకత్వంపై దృష్టి

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. అయితే ఆ రోజునే మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు? దాని చరిత్ర, ఈ ఏడాది థీమ్ ఏంటో తెలుసుకుందాం..

ప్రతి ఏడాది మార్చి 8నే మహిళా దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు?మార్చి 8 అనేది ఒక క్యాలెండర్ లో ఒక తేదీ మాత్రమే కాదు, ఒక మార్పుకు చిహ్నం. ఈ రోజు తేవడం కోసం ఎన్నో ఉద్యమాలు,రాజకీయపోరాటాలుచాలానే ఉన్నాయి. 1908 లో మహిళల కోసం పని గంటలు, సరైన జీతం, ప్రత్యేక ఓటు హక్కు కావాలని కోరుతూ కొన్ని వేల మంది మహిళలు న్యూయార్క్ నగరంలో నెలల పాటు సమ్మె చేశారు. ఇక 1910 కోపెన్‌హాగన్‌లో నిర్వహించిన ఒక మీటింగ్ లో క్లారా జెట్కిన్ అనే మహిళ ఇంటెర్నేషనల్ డే గురించి ప్రస్తావన వచ్చింది. అయితే, అప్పుడు 17 దేశాల మహిళలు ఏకగ్రీవంగా ఈ ప్రతిపాదికను అంగీకరించారు. 1917 మొదటి ప్రపంచ యుద్ధ టైమ్‌లో, రష్యాలో ఉన్న కొందరు మహిళలు "బ్రెడ్ అండ్ పీస్" కోసం ఎన్నో ధర్నాలు చేశారు. అయితే, ఇది మార్చి 8న మొదలైంది. ఐక్యరాజ్య సమితి 1975లో ఈ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. ఇక ఆ రోజు నుంచి ప్రపంచ దేశాలన్ని ప్రభుత్వ సెలవు దినంగా అంగీకరించి ఉత్తర్వులు జారీ చేశారు. అలా ప్రతి ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ రోజు మహిళల గొప్పతనం గురించి తెలియజేస్తుంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం – చరిత్ర...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట అమెరికాలో 1900లో ప్రారంభమైంది. ఆ కాలంలో మహిళలకు ఎక్కువగా పని గంటలు ఉంటూ జీతం తక్కువగా ఉండేది. ఆ పరిస్థితిని తట్టుకోలేని మహిళలు వారి హక్కుల కోసం తిరుగుబాటు మొదలుపెట్టారు. వారు తగిన వేతనం, పని గంటలు తగ్గించడం, ఓటు హక్కు వంటి అంశాలపై పోరాటాలు చేశారు. 1910లో సోషలిస్టు పార్టీ ఆఫ్ అమెరికా ఈ ఉద్యమానికి మద్దతుగా నేషనల్ ఉమెన్స్ డేని ప్రారంభించింది. ఇందులో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాలు కూడా పాల్గొన్నాయి. తర్వాత, ఐక్య రాజ్య సమితి 1975లో ఈ రోజును అధికారికంగా గుర్తించింది. 1977 నుంచి మార్చి 8ను అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రతిష్ఠాత్మకంగా జరుపుతున్నారు. అప్పటి నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు,విద్యాసంస్థలు మహిళల సాధన, సమాన హక్కులగుర్తుచేసేకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ప్రాముఖ్యత...అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



మహిళలసామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి, గౌరవించే రోజు. లింగ సమానత్వాన్నిప్రోత్సహించడం,మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురి ంచి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

2026 థీమ్... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో జరుపుకుంటారు. 2026కు సంబంధించి మహిళా సాధికారత, సమానత్వం, నాయకత్వంపై దృష్టి సారిస్తూ థీమ్ రెడీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి ఈసారి ప్రత్యేక థీమ్ 'గివ్ టు గైన్', అంటే ఒకరికి ఒకరు సహాయం చేస్తే, అందరికీ ప్రయోజనం కలుగుతుందని, సమాజంలో పురోగతి సాధ్యమవుతుందని ఈ థీమ్ సూచిస్తుంది.

# పద్మావతి కాంట్రాక్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ హాస్పిటల్ అండ్ ఫ్యాకల్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ కాంట్రాక్టును బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి

## సిఐటియు డిమాండ్

**కడప, రిమ్స్ మేజర్‌న్యూస్:** పద్మావతి హాస్పిటల్ అండ్ ఫ్యాకల్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ కాంట్రాక్టును తక్షణమే బ్లాక్‌లిస్ట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రిమ్స్ ప్రాంగణంలో శానిటేషన్ కార్మికులు ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా బి. మనోహర్ మాట్లాడుతూ రిమ్స్ ప్రాంగణంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గవర్నమెంట్ డెంటల్ హాస్పిటల్, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెంటల్ హాస్పిటల్, క్యాన్సర్ కేర్ సెంటర్ వంటి దాదాపు ఏడు సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థల్లో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సుమారు 111 మంది కార్మికులను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విధులకు రావద్దని చెప్పి పద్మావతి హాస్పిటల్ అండ్ ఫ్యాకల్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ కాంట్రాక్టర్ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.గత ఆరు నెలలుగా కార్మికులను ఇదే విధంగా బెదిరింపులకు గురి చేస్తున్నప్పటికీ ప్రజాస్వామ్య పద్ధతిలో జిల్లా అధికారులు, రిమ్స్




అధికారులు, రాష్ట్ర స్థాయి డీఎంఈతో పలుమార్లు చర్చలుజరిపామనితెలిపారు.ఆ చర్చల సందర్భంగా రాష్ట్రంలోని ఇతర రెండు జోన్లలో ఇలాంటి సమస్య లేదని, కేవలం రాయలసీమ ప్రాంతంలో మాత్రమే ఈ సమస్య కొనసాగుతోందని డీఎంఈ స్పష్టం చేసినట్లు చెప్పారు.ఈ సమస్యపై కార్మికులు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని పేర్కొన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న బోధనా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు మరియు ఇతర సంస్థల్లో ఎవరినీ తొలగించకూడదని స్పష్టంగా చెప్పినప్పటికీ, డీఎంఈ సూచనలను కూడా పట్టించుకోకుండా శానిటేషన్ కార్మికులను తొలగించడం అన్యాయమని ఆయన విమర్శించారు.తొలగించిన కార్మికులనుతిరిగివిధుల్లోకితీసుకునేవరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసిఐటియునగర అధ్యక్షులు పి. చంద్రరెడ్డి,మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకరరవి, ఆప్కాస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పవన్, కమిటీ సభ్యులు దస్తగిరి, సిఐటియు నాయకులు వెంకటసుబ్బయ్య, రమణారెడ్డి, ఏసన్న, ఉదయ్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# అమృత నగర్‌లో ఏఎస్పీ విబు కృష్ణ నేతృత్వంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- తనిఖీల్లో సరైన రికార్డులు లేని 21 ద్విచక్ర వాహనాలు, 2 ట్రాక్టర్లు, 11 ఆటోలు స్వాధీనం
- రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్
- అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజామున ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృతా నగర్ లో 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. సరైన రికార్డులు లేని 21 ద్విచక్ర వాహనాలు, 11 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా



అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. ఎవరూ రికార్డులు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగ భూషణం సూచించారు.కార్డన్ అండ్ సర్చ్ తనిఖీల్లో ప్రొద్దుటూరు ఎఎస్పీ విభూకృష్ణ, రూరల్ సి.ఐ ఎం .నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి సమాజంలో మహిళల పాత్ర క్రియాశీలకం

## – బిటీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోనిచారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీకళాశాలలోశనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు ఎందులోనూ తక్కువ కాదని,వారు ఎవరి సహాయం లేకుండానే ఎదగగల శక్తియుక్తులు కలిగి ఉన్నారని పేర్కొన్నారు.అయితే మన దేశంలో కుటుంబ నిర్ణయాలలో పాలుపంచుకునే భాగ్యం స్త్రీలకు చాలా కుటుంబాలలో ఇంకా అందలేదని అందువలన అన్ని కుటుంబాలలోను స్త్రీలను గౌరవించి కుటుంబ నిర్ణయాలలో వారి అభిప్రాయానికి విలువ నివ్వాలని ఆమె పిలుపునిచ్చారు. స్త్రీలు పురుషులు వేరువేరు జీవులు కాదని,స్త్రీపురుషులు ఇరువురు కలిసి ఈ సమాజాన్ని ముందుకు నడిపించాలని ఈ భావజాలాన్ని విద్యార్థి దశలోనే పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి నేతృత్వంలోని పురుష అధ్యాపకులు అందరూ కలసి మహిళా అధ్యాపకులకు,విద్యార్థినులకు పెన్నులు,బహుమతిగా అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఇందులో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు .అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# 10వ తేదీ నుంచి సువార్త స్వస్థత సభలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని తెలుగు గంగ దగ్గర ఉన్న చంద్ర ప్రతాప్ రెడ్డి కాలనీ లో జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈ నెల 10 తేదీ నుంచి 12 వరకు సువార్త స్వస్థత సభలు జరగనున్నాయని సంఘస్తురాలు నవ మణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో ముఖ్య ప్రసం గీకులు గా ఎం.బెంజ్ మెన్ దేవుని వాక్యాన్ని అందజేస్తారని తెలిపారు.సింగ ర్లుగా శ్రీధర్, సుబ్బారాయుడు లు క్రైస్తవ భక్తి గీతాలు ఆలపిస్తారని చెప్పారు.3 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలుజరుగుతాయని తెలిపారు. కావున క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభువైన యేసుక్రీస్తు ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు

# మైదుకూరు డివిజన్ పరిధిలో సమయపాలన లేని విద్యుత్ వేళలతో రైతుల ఇబ్బందులు

## – రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మార్చి ఒకటవ తేదీ నుండి మైదుకూరు విద్యుత్ డివిజన్ పరిధిలోని రైతులకు రోజువారి రైతులకు ఇచ్చే విద్యుత్తును సమయపాలన లేకుండా విద్యుత్తు విడుదల చేస్తుడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సేవాసమితి వైస్సార్ కడప జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. శనివారం దువ్వూరులో రైతుసేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కటారు రాఘవేంద్ర, అర్దకుల కృష్ణయ్యలతో కలిసి మాట్లాడుతూ విద్యుత్ అధికారులు రోజుకిచ్చే విద్యుత్తును ఒకే సమయంలో విడుదల చేయకుండా ఏ సమయం నుండి ఏ సమయం వరకు వస్తుందో తెలియక రైతులు ఇబ్బందులు పడుతు న్నారని ఒకరోజు ఒక సమయంలో వస్తే మరో రోజు మరో సమయంలో రెండు ,మూడువిడతలగా విడుదలచేస్తున్నారని అలాకాకుండారోజులో ఒకే సమయంలో విడుదల చేయాలని లేకపోతే రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి సమస్య పరిష్కారమయ్యే వరకు దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామని రమణ తెలియజేశారు.

# చైతన్యలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవం

## - హాజరైన ప్రముఖ మహిళా శిరోమణులు..

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవ ద్వారా సానుకూలత ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.మదనపల్లి పట్టణంలోని మహిళా ప్రముఖులు డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్,అడ్వకేట్ బాలజ్యోతి,గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శక్తి టీం అన్నమయ్య జిల్లా గాయత్రితో చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ వ్యాఖ్యానంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముత్తు ఆంగ్లమాధ్యమ పాఠశాల ప్రాంగణంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఐక్యరాజ్య సమితి 1975 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న విషయం విధితమే.అయినా కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా మహిళలకు చిన్నచూపు అన్ని రంగాల్లో సక్రమమైన స్థానం,సమాన స్థాయి వేతనం లాంటివి లేవన్నారు.అన్నమయ్య జిల్లాలో శక్తి టీం ద్వారా యువ కిశోర బాలికలకు మరియు చిన్న పిల్లలకు గుడ్ టచ్ మరియు ఎవరితో ఎలా మెలగాలి అనే అంశాలపై షార్ట్ ఫిలిం చేశామని అందరికీ అందుబాటులో ఉంచామని ఇంటిలో తల్లి తప్ప ఇంకెవరు ముట్టుకున్నా మూడు సంవత్సరాలు తర్వాత బాలికలు ఉపేక్షించ రాదన్నారు.డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎక్కువగా ఆత్మహత్య చేసుకోవడం కేవలం కుటుంబ సభ్యులతో కలిసి,మెలిసి సమయం గడపకపోవడమే అందు కారణమని అలాగే ఈ ఆధునిక యుగంలో ఎక్కువగా ఇంటర్నెట్ మాయలో పడి ఉన్న సంబంధ బాంధవ్యాలను వదులుకొని తాత్కాలికమైన సంతోషాలకు అలవాటు పడి జీవితాలను బలి చేసుకుంటున్నారని అందులో యువతులు అమ్మాయిలు,మహిళలు ఎక్కువగా మోసపోతున్నారన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ధైర్యంతో ముందడుగు వేయాలని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఉన్న హక్కులను తెలుసుకొని సమాజంలో నిలదీసే విధంగా ఉండాలన్నారు.సంస్థ జనరల్ సెక్రటరీ కవితా రాణి మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు తల్లే కాబట్టి ఒక స్త్రీ తల్లిగా చెల్లిగా అక్కగా గురువుగా సహచరిగా ఒక మంత్రిగా అన్నిరకాలుగా ఈ సమాజ పురోభివృద్ధికి తన సర్వస్వం అంకితం చేస్తూ జీవిస్తున్న మహిళలకు ఆత్మ రక్షణ కరువైందని తన తల్లి కూడా ఒకప్పుడు అమ్మాయి అని ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినులచే వేపించిన నాటక రూపకం ఆహుతులు ఆకట్టుకుంది.మహిళలు చదువుకున్న కూడా బెంగాల్లో ఒక మహిళ డాక్టర్ ఏ విధంగా చనిపోయిందో రూపకం ద్వారా తెలియజేశారు.తెలిసి తెలియని వయసులో యువతులు మోసపోయి గర్భం దాల్చితే తోడు నీడ లేక ఒంటరి మహిళగా ఒక బిడ్డను పెంచి ప్రవర్తమానం చేయడానికి జీవించడానికి సమాజంలో ఎదుర్కొనే సమస్యలను కళ్ళకు కట్టినట్లు చూపిన విధానం అందరి కంట కన్నీరు రప్పించేలా చేసింది.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,నేషనల్ హ్యూమన్ రైట్స్ విజిలెన్స్ కమిటీ చైర్మన్ ఆంధ్ర మరియు తెలంగాణ తనకంటి వేణుగోపాల్ రెడ్డితోపాటు సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబులతో కలిసి మహిళా మణులను సత్కరించడం జరిగింది హ్యూమన్ రైట్స్ కమిషన్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రియాంక ములకలచెరువు ప్రముఖ అడ్వకేట్ ఫరీదాలను మరియు విదేశాల నుంచి ప్రత్యేకతలుగా విచ్చేసినటువంటి రష్యా నుంచి జూలీ సౌత్ ఆఫ్రికా నుంచి ఫ్లారెన్స్ యూరప్ నుంచి ఫాతీల్ లను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందు ఉండాలంటే విద్యతోపాటు ఆర్థిక స్వావలంబన ఉన్నప్పుడు మాత్రమే స్త్రీ అన్నిచోట్ల గౌరవింపబడగలరు పూజింపగలదు మరియు సమాన స్థాయిలో సమాన స్థానం అందుకోగలదు కావున ప్రతి యువతి ప్రతి మహిళ ప్రతి బాలిక ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకొని అన్నింటిలో అందరికంటే ముందు ఉండాలని ఒక పురుషుడు చదువుకుంటే అతని మాత్రమే బాగుపడతాడు ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబం పూర్తిగా బాగుపడుతుందని కాబట్టి మహిళా విద్య మహిళ ఆర్థిక స్వావలంబన సమాజ శ్రేయస్సుకు దిక్సూచి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయుని బృందం మరియు యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.




# అందరికీ పెన్షన్ కోసం పోరాటాలు కొనసాగిస్తాం..

**- ఎల్ఐసి పెన్షనర్స్ మహాసభ జయప్రదం**

**- పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సుధీకర్ తిరిగి ఎన్నిక**

**అఖిలభారత బీమా పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ నేతలు**

కడప సిటీ మేజర్ న్యూస్ : పెన్షన్ అప్డేషన్ కోసం, అందరికీ పెన్షన్ కోసం రాబోయే కాలంలో తమ పోరాటాలు ఇతర సంఘాలతో కలిసి ఉధృతం చేస్తామని లిఅఖిల భారత బీమా పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు జయరాజ్, సంయుక్త కార్యదర్శి భాస్కర్ సోమయాజిలి స్పష్టం చేశారు. కడప డివిజన్ ఎల్ఐసి పెన్షనర్స్ 7వ మహాసభ లిఅమర్నాథ్ బాబు అధ్యక్షతన జరిగిందిలి. దీనికి కడప డివిజన్ పరిధిలోని అన్ని జిల్లాల నుండి పెన్షనర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లి రిజర్వ్ బ్యాంక్, సెంట్రల్ గవర్నమెంట్ సిబ్బందికి వేతన సవరణ జరిగినప్పుడల్లా ఆ రంగంలో పెన్షనర్లకు పెన్షన్ సవరణ కూడా జరుగుతుందని, తాము కూడా అదే న్యాయమైన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎల్ఐసి లో 2010 తర్వాత నియమితులైన సిబ్బందికి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేస్తున్నారని, దీని స్థానంలో 1995 నాటి పాత పెన్షన్ స్కీమ్ నే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహాసభలో లిఎస్డిఎం జి.కే.ఆర్.వి. రవికుమార్లి 1956 నుంచి పనిచేసిన తరాల ఉద్యోగులు ఎల్ఐసి ని గొప్పగా నిర్మించారని, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల నేతలు చంద్రపాల్, కిరణ్, , రఘునాథ్ రెడ్డి, అవధానం శ్రీనివాస్, ప్రతాప్, రామచంద్రరావులి సౌహార్ద్ర సందేశం ఇచ్చారు. మహాసభకు లిముడియం కిషోర్లి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 75 సంవత్సరాల నుండి 16 మంది సీనియర్ పెన్షనర్లను మహాసభలో సన్మానించారు. మహాసభ పెన్షన్ అసోసియేషన్ లినూతన అధ్యక్షులుగా బసెట్టి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కే.సుధీకర్, కోశాధికారిగా వి.అజయ్ కుమార్లి ను, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.




# నేడు నందలూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

## శ్రీ శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్ డా.బైన శ్రీనివాస రావు

కడప టౌన్,మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నందలూరు లోని డాక్టర్ పి.వి.నరసింహారావు హాస్పిటల్ లో మార్చి 8 వ తేదీన శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ కిడ్నీ వ్యాధుల నిపుణులు డాక్టర్ బైన శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు.మెగా ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు.ఈ శిబిరంలో బిపి,షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు.గుండె,కిడ్నీ, ఆర్థోపెడిక్,దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచితంగా ఓ.పి. చూడబడుతుందన్నారు.అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇస్తామన్నారు.తనతో పాటు ప్రముఖ గుండె వ్యాధుల నిపుణురాలు డాక్టర్ అంపాబత్తిని గౌరి శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు,సూచనలు అందిస్తారన్నారు. సామాజిక



సేవా దృక్పథంతో జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను తాము నిర్వహిస్తున్నట్లు వివరించారు. సామాన్య,మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత సర్జరీలు చేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని నందలూరు పరిసర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు.పేర్ల నమోదు కొరకు 9505046850 అనే నెంబర్ ను సంప్రదించాలని వారు కోరారు.

# అదుపుతప్పి టమోటా లారీ బోల్తా..

లింగాల మేజర్ న్యూస్:లింగాల మండలంలోని పార్నపల్లి -- వెలిదండ్ల గ్రామాల మధ్య శనివారం టమోటాలతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన బోల్తాపడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరగకపోవడం ఊరట కలిగించింది. అయితే లారీలో తరలిస్తున్న టమోటాలకు గణనీయమైన నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. వివరాల ప్రకారం, రైతుల నుంచి సేకరించిన టమోటాలను మార్కెట్‌కు తరలించేందుకు వెళ్తున్న లారీ పార్నపల్లి -- వెలిదండ్ల మధ్య రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయి రోడ్డుపక్కకు వాలి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీసి సహాయం చేశారు. లారీ బోల్తా పడటంతో వాహనంలో ఉన్న టమోటా క్రేట్లు రోడ్డుపై



చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో టమోటాలు మట్టిలో కలిసిపోయి పంటకు భారీ నష్టం జరిగినట్లు తెలిపారు.

## 11వ తేదీన కాకినాడ విస్తృత సమావేశం జయప్రదం చేయాలి

### - వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు..



కడప మేజర్ న్యూస్ : ఈనెల 11వ తేదీన వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశానికి కమలాపురం నియోజకవర్గం ఇన్చార్జి నరేన్ రామానుజన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ల ఆదేశాల మేరకు వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం ఆరు మండలాల నుంచి మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు నాయకులు ప్రతి ఒక్కరు ఈనెల 11వ తేదీన కాకినాడ జిల్లా లోని సూర్య కళామందిర్ వైయస్సార్సీపిఎస్సి ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడమైనదని వైఎస్ఆర్సిపి ఏసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు తెలిపారు. ఈ సమావేశానికి కమలాపురం నియోజకవర్గం దళిత ఫోర్స్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టిజే సుధాకర్ బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, వీరి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలోని ఎసి సెల్ ఎస్సీ విభాగం రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము పెద్ద ఎత్తున జరుపుచున్నారు. కమలాపురం నియోజకవర్గం నుండి తప్పకుండా రావాలని కోరుచున్నాము. 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఎస్సీ నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో మనం కూడా పాల్గొని ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచకాలను దళితుల మీద దాడులను రాను రాను ఎక్కువైనాయి ఇంకా ముఖ్యమైన విషయాలు రాష్ట్ర నాయకులు మనతో మాట్లాడతారు తప్పకుండా హాజరు కావాలని కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాతంగి సుబ్బరాయుడు తెలుపుతున్నాము. తప్పకుండా అందరూ రావాలి. మీరు రావలసిన వారు మాకు ఫోన్ నెంబర్లు ఇవ్వాలని కోరారు.

## నేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పెన్నానది తీరాన వున్న రామేశ్వరం శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ధర్మకర్త మండలి సౌజన్యంతో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నేడు అభిలాష్ నేత్ర వైద్యశాల ప్రొద్దుటూరు వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి, మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ యస్. గురుమూర్తి, డాక్టర్ యస్. గురుఅభిలాష్ పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటిలో శుక్లాలు ఉన్నవారికి అభిలాష్ నేత్ర వైద్యశాల నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడునని వివరించారు. ఆపరేషన్ చేయించుకొనే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పేషెంట్ యొక్క ఫోనెనెంబరు తమ వెంట తీసుకొని రావలెనని సూచించారు.

## ఆదిత్య కళాశాలలో అట్టహాసంగా ముగిసిన ఫ్యూజన్ - 2026

### - హాజరైన జెఎన్ టియుఎ ప్రొఫెసర్ వి.నాగ ప్రసాద్ నాయుడు

### - ఉత్సాహభరితంగా పాల్గొన్న విద్యార్థులు




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఫ్యూజన్ - 2026 విద్యార్థుల ఉత్సాహ భరితమైన భాగస్వామ్యంతో శనివారం అట్టహాసంగా ముగిసింది.ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా జెఎన్టియుఎ ప్రొఫెసర్ వి.నాగ ప్రసాద్ నాయుడు (డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్) విచ్చేసి,విద్యార్థుల కోసం ఇంత పెద్దఎత్తున సాంకేతిక సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించడంలో సంస్థ చేసిన కృషిని అభినందించారు. రెండవ రోజు,హ్యాక్స్ప్రింట్,టెక్ తంబోలా,పేపర్ ఫ్యూజన్ మరియు డ్రోన్ ప్రదర్శనపై వర్క్‌షాప్‌తో సహా అనేక సాంకేతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సాంకేతిక కార్యక్రమాలతోపాటు,రిథమ్ మరియు ఓపెన్ మైక్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు తమ సృజనాత్మకత మరియు కళాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి ఒక ఉత్సాహభరితమైన వేదికను అందించాయి.డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఫ్యూజన్ 2026ను విజయవంతం చేసినందుకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ, విజేతలను , నిర్వాహకులను అభినందించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు, వివిధ సాంకేతిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో , వాటిలో పాల్గొనడంలో చురుకుగా పాల్గొన్నందుకు విద్యార్థులు మరియు అధ్యాపకులను అభినందించారు. ముగింపు వేడుకలో ముఖ్య అతిథి వివిధ పోటీలలో విజేతలు మరియు రన్నరప్‌లకు సర్టిఫికెట్లు , బహుమతి నగదును పంపిణీ చేశారు.ఫ్యూజన్ 2026ను విజయవంతం చేయడంలో సహకరించిన యాజమాన్యం, ముఖ్య అతిథులు, అధ్యాపక సమన్వయకర్తలు, విద్యార్థి వాలంటీర్లు , పాల్గొనేవారికి కన్వీనర్ డాక్టర్ ఎస్.మునిరత్నం కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల ఫెస్ట్ విజయవంతంగా ముగిసినందుకు ధన్యవాదాలు తెలిపే ఓటుతో కార్యక్రమం ముగిసింది.

# సెకండరీగ్రేడ్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

### - ప్రభుత్వ ప్రాథమికవిద్య బలోపేతం కావాలి - ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి




**కలసపాడు మేజర్ న్యూస్ :** సెకండరీ గ్రేడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించి,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ కార్యదర్శి పి.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శి గా నియమితులైన ఎస్టీయూ రాష్ట్రనాయకుడు పి.రమణారెడ్డికి ఎస్టీయు మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజు నాయక్ ల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కలసపాడులో సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఎస్జీటీగా నియామకం పొంది సుమారు 30 నుండి 35 సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత కూడా పదోన్నతులకు నోచుకోక ఎస్జీటీలుగానే పదవీ విరమణ చెందడం చాలా అన్యాయం అన్నారు.ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎమ్ పోస్ట్ ను మంజూరు చేయడంతో పాటు, ప్రస్తుత ఆదర్శ ప్రాథమిక పాఠశాలల యందలి పిఎస్ హెచ్ఎమ్ పోస్టులన్నింటినీ కూడా ఎస్జీటీ పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలన్నారు.అయిదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించడం,అత్యవసర పరిస్థితులలో సెలవులు కూడా వాడుకోవడానికి వీలులేనట్టి ఏకోపాధ్యాయ పాఠశాలల యందు విద్యావాలంటీర్లను నియమించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చట్ట సవరణ చేసి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించినపుడు మాత్రమే ప్రభుత్వ విద్యారంగానికి న్యాయం జరుగుతుందన్నారు. 50సంవత్సరాలు పైబడిన ఎస్జీటీలకు ఏఏఎస్ మరియు పదోన్నతుల విషయంలో శాఖాపరమైన పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల యందు మాత్రమే పూర్వప్రాథమిక తరగతులను ప్రారంభించి, అంగన్వాడీలను విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. లక్షలకు లక్షలు వెచ్చించి,సుదూర ప్రాంతాలలోని కార్పొరేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం పదిహేనువేలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే తల్లికి వందనం అమలు చేయాలన్నారు. అరకొరగా వస్తున్న పాఠశాల నిర్వహణనిధులు ఏమాత్రం సరిపోవడంలేదని,నిర్వహణ నిధులను రెట్టింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రాథమిక విద్య అన్ని పాఠశాలలలో మాతృ భాషలో జరిగినప్పుడు మాత్రమే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అదేవిధంగా ఉమ్మడి సర్వీసు రూల్స్,టెట్ మరియు సిపిఎస్ రద్దు పై రాష్ట్రస్థాయిలో,జాతీయస్థాయిలో ఉద్యమాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.రమణయ్య,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లాఆర్థికకమిటీ సభ్యుడు కె.వి.సత్యనారాయణ, రీజనల్ ఆఫీస్ ఇన్చార్జి కస్తూరి శ్రీనివాసులు, మండల శాఖ ఆర్థిక కార్యదర్శి పి.గురుప్రసాద్, జిల్లాకమిటీసభ్యులు జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి, మండల శాఖ గౌరవాధ్యక్షుడు బి భాస్కర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు,మండలశాఖ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేయకపోయినా ఒప్పుకోవాలని పోలీసులు బలవంతం చేస్తున్నారు

### బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య ..



కడప మేజర్ న్యూస్ : దొంగతనం చేయకపోయినా ఒప్పుకోవాలని బాధితుడు గండి రామాంజనేయులు ను పోలీసులు బలవంతం చేయడం సరి కాదని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందేలా బాల ఓబయ్య అన్నారు. పెండ్లిమర్రి మండలం వెల్లటూరి గ్రామానికి చెందిన గండి రామాంజనేయులు మద్యం షాపులో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం షాపులో 2024 సంవత్సరం దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఆరోజు అంతకు ముందు రోజు అనారోగ్యం కారణంగా రామాంజనేయులు రెండు రోజులపాటు డ్యూటీకి రాలేదని చెప్పారు. ఈ విషయం షాపు సూపర్వైజర్ సోమశేఖర్ రెడ్డి కి కూడా చెప్పినట్లు తెలిపారు. దొంగతనం జరిగిన రోజు అక్కడే పని చేస్తున్న వెంకటరమణకు బదులుగా తన తండ్రి వెంకటసుబ్బయ్య నైట్ డ్యూటీ కి వచ్చాడని తెలిపారు. వెంకటసుబ్బయ్య డ్యూటీలో ఉండగానే దొంగతనం జరిగినట్లుగా వివరించారు. దొంగతనం కేసులో రామాంజనేయులకు ఎలాంటి సంబంధం లేకపోయినా సూపర్వైజర్ సోమశేఖర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెండ్లిమరి పోలీసులు తన తోపాటు మరో ముగ్గిరిని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారించి పంపించినారన్నారు. 6.3. 2026 తేదీన పోలీసులు వారి అందరినీ పిలిచి విచారించి వాళ్లను పంపగా తనను మాత్రమే స్టేషన్ లో పెట్టి దొంగతనం కేసును ఒప్పుకోవాసిందిగా అని పోలీసులు దారుణంగా కొట్టారని చెప్పాడు. రామాంజనేయులకు దొంగతనానికి సంబంధం లేదని చెబుతున్న వినకుండా పోలీసులు తనను కొట్టడంవల్ల బొటన వ్రేలు ఇరిగిందన్నారు. బాధితుడు దండం పెట్టి చెప్తున్నా తోలు బెల్టుతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని ఆరోపించారు. డ్యూటీలో ఉన్న వ్యక్తులను వదిలి దళితుడైన తనను కొట్టి కేసులో ఇరికించాలని చూస్తున్నారని తెలిపారు. సూపర్వైజర్ సోమశేఖర్ రెడ్డి తో పాటు సిద్దయ్య, హరీష్, వెంకటరమణ లు అగ్రకులానికి చెందిన వారిని తాను మాత్రమే దళితుడనని కేసు ఒప్పుకోవాలని పోలీసులు బలవంతం చేస్తున్నారని దీనిపై ఎస్పీ, ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, మహిళా అధ్యక్షురాలు విజయ, జిల్లా అధ్యక్షులు గెంటెం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల ఐకమత్యానికి కృషి చేస్తా..

### - రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు

### - యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ కృష్ణారెడ్డి



కొండాపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో అఖిల భారత రెడ్డి సంఘం బలోపేతం చేసేం దుకు కృషి చేస్తానని యువజన విభాగ ఉపాధ్యక్షులు బయ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘం నందు యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులుగాబయ కృష్ణారెడ్డి అను తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. నాయకత్వం అంటే కేవలం ముందు నడవడం కాదు, అందరినీ కలుపుకొని వెళ్లడం అని పేర్కొన్నారు.రెడ్డి సంప్రదాయాల సాక్షిగా, యువత గళమైఅఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తూ, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామినవుతానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాన న్నారు. రంగంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ

కలసపాడు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి, 08, 2026) సందర్భంగా కలసపాడు శాఖ విద్యా సంస్థలద్వారా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధంగావున్న. కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలసపాడు మండల కేంద్రంలోని బాలికల, బాబర ప్రభుత్వ ఉన్నత పాఠశాలదిన మరియు కస్తూర్బా ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు శాఖ విద్యా సంస్థల చైర్మన్ అఫ్రోజో షేక్ ప్రాయోజకత్వంలో, సి.ఎ. షేక్ హెచ్ క్ హెచ్ ఎం. ఖాద్రీ, కళాశాల ప్రిన్సిపాత వి.శ్రీని –వాసులు, ఏ.ఓ పి. పి. వెంకటరెడ్డి, కె. జయరామిరెడ్డి, పి.రవి –ప్రతాపరెడ్డి రైటింగ్ ప్యాడ్స్ అందించారు. ఈ సందర్భంలు జు. రామాపురం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మెర్సీ మెర్సిమాలిని మాలిని కలసపాడులోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్ర మూర్తి, యాదవ్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, కస్తూర్బా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెడ్డి జ్యోతి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా లేపాక్షి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉండే సురక్షా బ్లడ్ సెంటర్ వారికి 19 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. బ్లడ్ సెంటర్ మేనేజర్ పెద్ద ఓబులరెడ్డి , డాక్టర్ వంశీ, రమేష్ లక్ష్మిదేవి కళాశాల ప్రధానాచార్యులు ఆర్. రామచంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ ఆర్. నాగభూషణ శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## టిడిపి సీనియర్ నాయకుడుగడి రామరాజు భౌతికాయాన్ని నివాళులు..
### – టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి..

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని34 వ వార్డు (రాజుగారివీధి) మాజీ కౌన్సిలర్ అశోక్ కుమార్ రాజు గారి మామ టిడిపి సీనియర్ నాయకుడు గడి రామరాజు గారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి భౌతికాయాని సందర్శించిపూలమాల వేసి నివాళులర్పించిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి. ఆయన మృతి చెందిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు . ఆయన వెంట మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రం పాటి వెంగల్ రెడ్డి మాజీ ఎంపీపీ బైసాని ప్రతాప్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



# నేడు మదనపల్లెలో ఎస్.ఆర్ షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభం

### – హాజరుకానున్న ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి
### – విచ్చేయనున్న మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే, రాజకీయ ప్రముఖులు
### – ప్రజలు తరలిరావాలని సంస్థ డైరెక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో నేడు అనగా ఆదివారం అతిపెద్ద వస్త్ర ప్రపంచమైన ఎస్.ఆర్.షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభానికి సర్వం సిద్ధమైనట్లు సంస్థ డైరెక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం బర్మా వీధిలోని విమల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ఏరియా మేనేజర్ బాలు,మార్కెటింగ్ మేనేజర్లు మూర్తి,కృష్ణ చైతన్యలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రిటైల్ వస్త్ర రంగంలో వస్త్ర రారాజుగా పేరుపొందిన ఎస్.ఆర్ షాపింగ్ మాల్ 15వ బ్రాంచ్ మదనపల్లె పట్టణం సిటిఎం రోడ్డులో 10:30 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి హాజరవుతుండగా ముఖ్య అతిథులుగా రవణా,యూత్ అండ్ స్పోర్ట్స్ మినిస్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ కిరణ్ రెడ్డి,వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీరామ్ చినబాబు,జనసేన పార్టీ మదనపల్లి ఇంచార్జ్ గంగరాపు రాందాస్ చౌదరి,మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం,చంద్ర మోహన్ నర్సింగ్ హోమ్ ప్రొప్రైటర్ డాక్టర్ పూనగంటి చంద్రమోహన్ శెట్టి హాజరవుతున్నారన్నారు.రాష్ట్రంలో ఎస్.ఆర్ షాపింగ్ మాల్స్ మొత్తం 15 బ్రాంచిలు ఉన్నాయని,మదనపల్లి వస్త్ర ప్రియులకు



షాపింగ్ కు అనుకూలంగా ఉంటుందని,వారి అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలలో ఉండే విధంగా ఎస్.ఆర్ షాపింగ్ మాల్ ను మదనపల్లిలో ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు.దేశ నలుమూలల నుండి నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేసి గత 20 సంవత్సరాలుగా ఆంధ్ర ప్రజలు ఆదరణ పొందుతున్నామని ప్రారంభోత్సవ సందర్భంగా ఫ్యామిలీ మొత్తానికి సరిపడేలా అన్ని ఫ్లోర్స్ లోను ఆకర్షిణీమైన ఆఫర్లను అందిస్తున్నామన్నారు.రాబోయే ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా ఇది మంచి అవకాశమని దీనిని మదనపల్లి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పవిత్ర రంజాన్ – ఆత్మశుద్ధి, కరుణకు ప్రతీక

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ముస్లింలు అత్యంత భక్తి, నియమ నిష్ఠలతో ఆచరించే పవిత్ర మాసం రంజాన్. ఈ మాసం కేవలం ఉపవాసానికి మాత్రమే పరిమితం కాదు; ఇది మనసును, మనోగతాన్ని, జీవన విధానాన్ని పవిత్రత వైపు మలిచే ఆధ్యాత్మిక సాధన. రంజాన్ మాసం ద్వారా మనిషి తన కోరికలను నియంత్రించుకోవడం, సహనం పెంపొందించుకోవడం, ఇతరుల కష్టాలను అర్థం చేసుకోవడం నేర్చుకుంటారు.

### ఖురాన్ అవతరణ మాసం – జ్ఞాన దీప్తి

ఇస్లాం మత విశ్వాసం ప్రకారం పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ రంజాన్ మాసంలోనే అవతరించింది. ఖురాన్ మనిషికి ధర్మం, న్యాయం, కరుణ, సమానత్వం వంటి విలువలను బోధిస్తుంది. ప్రతి అక్షరంలోనూ మానవత్వాన్ని నిలబెట్టే సందేశం ఉంటుంది. రంజాన్ నెలలో ఖురాన్ పారాయణం చేయడం, దాని సందేశాన్ని జీవనంలో ఆచరించడం ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.ఉపవాసం -- శరీరానికి మాత్రమే కాదు, మనసుకు కూడా ఆనందాన్ని ఇస్తుందని ఆమె అన్నారు.

ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు త్యజించడం ఉపవాసం యొక్క బాహ్య రూపం మాత్రమే. అసలు ఉపవాసం అంటే చెడు ఆలోచనలను, చెడు మాటలను, చెడు క్రియలను దూరం పెట్టడం. ఇది మనిషిని నియంత్రణ, సహనం, కృతజ్ఞత వంటి గుణాల వైపు నడిపిస్తుంది. పేదల ఆకలి బాధను అనుభవించి, వారికి సహాయం చేయాలనే దయా భావం ఈ మాసంలో మరింత పెరుగుతుంది.

### జకాత్ మరియు దానధర్మాలు – సమానత్వానికి నిదర్శనం అని అన్నారు.



రంజాన్ మాసంలో జకాత్ మరియు సదఖా రూపంలో దానం చేయడం ముఖ్యమైన ఆచారం. సమాజం లో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత నివ్వడం ద్వారా సమానత్వ భావన బలపడుతుంది. నీ పొరుగువాడు ఆకలి తో ఉండగా నువ్వు తృప్తిగా ఉండకూడదు అనే మానవతా సందేశాన్ని ఇస్లాం స్పష్టంగా చెబుతుంది.

### తరావీహ్ నమాజ్ -- ఆధ్యాత్మిక సమ్మేళనం

రంజాన్ రాత్రుల్లో మసీదుల్లో నిర్వహించే తరావీహ్ ప్రార్థనలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి. సమూహంగా ప్రార్థించడం ద్వారా సామూహిక ఐక్యత బలపడుతుంది.

ఇస్లాం -- శాంతి, సమానత్వం, మానవత్వానికి మార్గదర్శి అన్నారు.ఇస్లాం మతం శాంతి, కరుణ, సమానత్వాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటిస్తుంది. జాతి, వర్ణం, భాష తేడాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలని బోధిస్తుంది. రంజాన్ మాసం ఈ విలువలను ఆచరణలో పెట్టే సువర్ణావకాశం.పవిత్ర రంజాన్ మాసం మనసును శుద్ధి చేసి, జీవనానికి కొత్త దిశను చూపించే ఆధ్యాత్మిక యాత్ర. ఖురాన్ మార్గదర్శకత్వంతో, ఉపవాసం ద్వారా నియంత్రణతో, దానధర్మాల ద్వారా కరుణతో -- రంజాన్ మనిషిని ఉత్తమ వ్యక్తిగా తీర్చిదిద్దే పవిత్ర కాలం.ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం పాఠాలు నేర్పాలని మనసారా కోరుకుందాం అని అన్నారు.

## 2026 జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపిక
### – బండాత్మకూరు సుదర్శన శర్మ.

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన శర్మ 2026 ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. నా వివిధ సేవలను గుర్తించి ఈ పురస్కారానికి నన్ను ఎంపిక చేయడాన్ని ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు డాక్టర్ బండాత్మకూరు సుదర్శన శర్మ విలేఖరులకు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా 2026 మార్చి 8 వ



తేదీ ఆదివారం న్యూఢిల్లీ లో ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కమిటీ సమావేశంలో జరుగునున్న జాతీయ స్థాయి సమావేశంలో అందుకోనున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ పురస్కారం అందుకోవడం నాకు గొప్ప వరంగా భావిస్తున్నానని బండాత్మకూరు సుదర్శన శర్మ తెలిపారు.

# ఆర్యవైశుల దాతృత్వం - మృతి చెందిన ఆవులకు అంత్యక్రియలు

**- ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఆవులు మృతి - అంత్యక్రియలు నిర్వహించిన ఆర్యవైశ్యులు**



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ప్రముఖ పర్యాటక క్షేత్రం పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో ప్లాస్టిక్ నిషేధం లేకపోవడం స్వామి వారిని దర్శించుకు నేందుకు వచ్చే భక్తులు ఎక్కువ శాతం ప్లాస్టిక్ ఉత్పత్తులను ఉపయోగించడంతో అవి ఎక్కడపడితే అక్కడ పారివేయడం పట్ల తెలిసి తెలియక మూగజీవాలు ఆ ప్లాస్టిక్ వ్యర్థాలను తిని చనిపోతున్నాయి. స్థానిక ప్రజలుచిన్న వస్తువు కొన్న ఇంటి నుంచి బ్యాగు తెచ్చుకొని సరుకులు తీసుకెళ్లే సంప్రదాయాన్నిమర్చిపోవడంతో లక్షల్లో ప్లాస్టిక్ కవర్లు వ్యర్థాలుగా మారుతున్నాయి. పశుగ్రాసం లేకపోవడంతో మూగజీవాలు మఠం వీధుల్లో తిరుగుతూ వాటిని తినేస్తున్నాయి దీంతో క్షీణించి ఎక్కడ పడితే అక్కడ మరణిస్తున్నాయి దేవునిగా భావించే గోమాతలు సైతం ఎక్కడికి అక్కడ అనారోగ్యంతో ఆశువులు బా స్తున్నాయి. అంగలలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు అమ్మడంతోనే దీనిపై నిషేధం లేకపోవడంతోహద్దులేకుండాపోయింది దీని నివారించాల్సినఅధికారులుచూసిచూడనట్లు వ్యవహరించడంతో ప్లాస్టిక్ కవర్లు వీధుల్లో గాలిపటాల ఎగురుతున్నాయి. వారంరోజులుగా మృతి చెందడంతో ఆ విషయాన్ని స్థానికఆర్యవైశ్యులు గుర్తించి అన్న దాన సత్రంవద్ద గోమాతను మంగళవాయిద్యాల నడుమ గోమాతఊరేగింపుగాతీసుకెళ్లి సాంప్రదాయ పద్ధంగాఆర్యవైశ్యులుఅంత్యక్రియలు నిర్వహించారు..

# మదనపల్లె తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం ఆర్.జె.వెంకటేష్

**- తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ప్రశంసలు - పెద్దఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ జన్మదిన వేడుకలు శనివారం అభిమానులు,నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జరిగాయి. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్.జె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.అలాగే పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు.ఈ సందర్బంగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరియు సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ, మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,గారబురుజు నరసింహ రెడ్డి,శివకృష్ణ ఓవిద్యాసాగర్,గండికోట గణేష్ బాబు,శ్యామలతోపాటు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమాల సుదర్శనం,గుండా మనోహరతోపాటు అభిమానులు పాల్గొని అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా దుశ్యాలువ, పూలమాల,పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్బంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతోపాటు పలువురు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ తోపాటు మదనపల్లె నియోజకవర్గంలో గుర్తింపు కలిగిన ఏకైక నాయకుడు ఆర్.జె.వెంకటేష్ అని కితాబునిచ్చారు.తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా అహర్నిశలు పనిచేసిన గొప్ప నాయకుడిగా ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు.విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకుని ప్రజల హృదయాలను గెలుచుకున్న నేత ఆర్.జె.వెంకటేష్ అని స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఒక సైనికుడిలా పార్టీ కోసం పోరాడారని కొనియాడారు.రానున్న రోజుల్లో కూడ పార్టీకి మంచిగుర్తింపు తీసుకురావడం కోసం పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఆయన ఉన్నతపదవులనుఅలంకరించాలని ఆకాంక్షించారు. ఆర్.జె వెంకటేష్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన నాయకుల్లో మొదటి వరుసలో వున్నారన్నారు.ఇలాంటినాయకత్వలక్షణాలున్న వ్యక్తి రాష్ట్రస్థాయిలో సేవలు అందించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లుతెలిపారు.అనంతరం ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ తాను రైతుబిడ్డనని పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఇష్టం లేక పోయినా అభిమానుల విజ్ఞప్తిమేరకుహాజరుకావడం జరిగిందని తెలిపారు.తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికిపేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.తానుభవిష్యత్తులోనూపార్టీకోసం సైనికుడుగా పనిచేయడానికి ఎప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశ్వంలో ఘనంగా టెక్నోఫిలియా 2026 టెక్నికల్ ఫెస్ట్

## - హాజరైన జేఎన్ టీయుఎ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డాక్టర్ నాగప్రసాద్ నాయుడు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టెక్నోఫిలియా - 2026 టెక్నికల్ ఫెస్ట్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డాక్టర్ నాగప్రసాద్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు వేదికగా పేపర్ నోవా,ప్రాజెక్ట్ ఎక్స్‌పో,టెక్నికల్ క్విజ్ మరియు పలు పోటీలు నిర్వహించారు.ఈ టెక్ ఫెస్ట్‌కు డాక్టర్ వసంత సెల్వకుమార్ మరియు డాక్టర్ బి.సురేష్ బాబు కన్వీనర్లుగా వ్యవహరించి విద్యార్థులకు అన్నిరకాల ఆసక్తికరమైన సాంకేతిక పోటీలు నిర్వహించారు.ముఖ్యంగా పేపర్ నోవా (పేపర్ ప్రెజెంటేషన్),పోస్టర్ కాంక్లేవ్ (పేపర్ ప్రజెంటేషన్),క్విజ్ బైట్ (టెక్నికల్ క్విజ్ ),డీ కోడింగ్,ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్,సి థండర్స్ వంటి టెక్నికల్ ఈవెంట్లు విద్యార్థుల సాంకేతిక ప్రతిభను వెలికితీసేలా రూపొందించబడ్డాయి.ఈ టెక్నికల్ ఫెస్ట్‌లో అనంతపురం అన్నమయ్య కడప చిత్తూరు తిరుపతి జిల్లాల నుండి అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు సుమారుగా 200 విద్యార్థులు వివిధ రకాల పోటీలలో పాల్గొని,విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు.ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆకర్షణీయమైన ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు,ఆవిష్కరణాత్మక ఆలోచన,సమస్య పరిష్కార సామర్థ్యం,బృందపని కమ్యూనికేషన్ స్కిల్స్ను పెంపొందిస్తాయన్నారు. అంతేకాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో టెక్ ఫెస్టులు కీలక పాత్ర పోషిస్తాయని,విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతోపాటు టెక్నికల్ ప్రజెంటేషన్ స్కిల్స్ ను అనేక రకాలుగా నేర్చుకోవాలని ఇంకా ప్రతి ఒక్కరు బాధ్యత తమ జీవితంలో ఉన్నతమైన పొజిషన్ చేరుకోవాలంటే రాబోయే తరాలకు కావలసిన ఇంజనీరింగ్ టెక్నాలజీని అందించే బాధ్యత మీలాంటి యువ ఇంజనీర్లకు ఉందని,భావితరాల దృష్ట్యా ఇప్పుడు చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు దేశ భవిష్యత్తు దృష్ట్యా మీ మీద ఎంతో టెక్నికల్ అంశాలకు సంబంధించిన బాధ్యత ఉందని,దేశ అభివృద్ధిలో మీ అందరూ టెక్నికల్ ఇంజనీరింగ్ విభాగం నందు భాగస్వాములు కావాలని జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ నాగప్రసాద్ నాయుడు విద్యార్థులను కొనియాడారు.జీవితంలో మంచి ఉద్యోగాలు సాధించాలంటే ఇలాంటి కార్యక్రమాల్లో ఉన్నతమైన ప్రదర్శన ప్రదర్శించాలని ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలియజేశారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని కార్యక్రమాలను ప్రారంభించారు.విద్యార్థులు స్వచ్ఛందంగా సుమారుగా 30 స్టాల్స్ ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.టెక్నోఫిలియా టూకే టూ సిక్స్ ముగింపు కార్యక్రమం నందు, ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించినందుకు, ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి అన్ని విభాగాల డీన్స్,హెచ్.ఓ.డీలు, అధ్యాపకులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ , విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 10లోపు వేతన పెంపు ప్రకటించాలి

**- ఏఐటియూసి నేతలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంగన్వాడీలకు సంబదించి ఈనెల10వ తేది లోపు వేతన పెంపును ప్రకటించాలని, లేదంటే దశల వారీగా ఆందోళనలు చేపడుతామనిఏఐటియూసినేతలుబాదుల్లా,మంజుల, ప్రభావతి, రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మహాధర్నాకు వెళ్లనికుండా కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బదం ప్రకటించడాన్ని తప్పుపట్టారు. అలాగే తమ 10 డిమాండ్లపై తొమ్మిదిని పరిష్కరించామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటన అసత్యమని తెలిపారు. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, శైలజ, భాగ్యలక్ష్మి, లీలావతి, పద్మా తదితరులు పాల్గొన్నారు.

# కడప డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి తండ్రిని పరామర్శించిన మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి తండ్రి నతానియల్ నరాల సంబంధమైన సమస్యలతో, వయోభారంతో కడపలో జగదీష్ న్యూరో కేర్ ఆసుపత్రిలో గత కోద్ది రోజులుగా చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి ,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా , తదితరులు పరామర్శించారు. విజయ జ్యోతి గారిని అడిగి నతానియల్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.



# ట్రాక్టర్ టైర్ పేలి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్ - వ్యక్తి మృతి

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ట్రాక్టర్ టైర్ పేలి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నిడిజీవ్వి గ్రామానికి చెందిన రామయ్య (37) ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తు,ఆర్టీపీపీలో డ్యూటీ లేనప్పుడు నాపరాయి ట్రాక్టర్ పనికి పోతూ జీవనం సాగిస్తున్నాడు. నాపరాయి గనిలో పని ముగించుకొని ట్రాక్టర్ లో కూలీలను ఎక్కించుకొని కదిరి వారి పల్లి గ్రామంలో వదిలిపెట్టడానికి బయలుదేరాడు. కదిరివారి పల్లి గ్రామం సమీపం వద్దకు రాగా ట్రాక్టర్ టైర్ పేలి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న సంఘటనలో విద్యుత్ తీగలు ట్రాక్టర్ పై పడ్డాయి. రామయ్యకు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలైనవి. 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు కలరు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఊరి బడి లేకపోతే బడుగులకు భవిష్యత్తు లేదు..!

## - ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం.

## - ప్రాంతీయ సదస్సులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు ..

**బద్వేల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు లేకపోతే పేదలకు నాణ్యమైన విద్య అందదని, తద్వారా పేదల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. శనివారం సాయింత్రం బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ అధ్యక్షతన "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే అంశంపై ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు తీరా గద్దినెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో వైసీపీ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పు పట్టిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, తాము అధికారంలోకి రాగానే జీవో 117 ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో 117 స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను




చేస్తున్నారన్నారు. వివిధ యాప్ ల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేయడంలో పాలకవర్గాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థల ఆదేశాల మేరకే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు.

ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తూ మరోవైపు ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోకి తరలి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తున్నారన్నారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయులను కుదించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే సాక్షాత్తు విద్యాశాఖ కమిషనర్ రాష్ట్రంలోని ఉన్న 43 వేల పాఠశాలల నుండి 11 వేల పాఠశాలను కుదిస్తామని ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,70,000 ఉపాధ్యాయ పోస్టులను 1,10,000 పోస్టులకు కుదించేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని, 2020 నాటికి ప్రభుత్వ పాఠశాలలో 46 లక్షల మంది విద్యార్థులు కొనసాగుతుండగా 2025 నాటికి 31.50 లక్షల మందికి మంది మాత్రమే ఉన్నారని, ప్రస్తుతానికి ఆ సంఖ్య 29.30 లక్షల మందికి పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగకుండా కుట్రలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య తగ్గిపోవటానికి ఉపాధ్యాయులే కారకులని చిత్రీకరించేందుకు పాలకుల ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోకపోతే, పేదలకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మాసం నుండే ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నాలుగు దశలుగా నిర్వహించాలని, నిర్ణయించామని ఆ మేరకు మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించామని, రెండవ దశలో మండల స్థాయి సమావేశాలు, మూడవ దశలో ఇంటింటి ప్రచారం చేపట్టనున్నామని, నాలుగవ దశలో ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాన్ని యుటిఎఫ్ భుజానికెత్తుకొని ముందుకు వెళ్తున్నా పాలకుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేదన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాఠశాలల్లో ఉదయం ఒక గంటపాటు, సాయంత్రం ఒక గంటపాటు అదనంగా పనిచేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.గోపీనాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచి రెడ్డి, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ.లాజరస్, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్ బి.ఓబన్న, సహాధ్యక్షుడు వై.వెంకట రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సి.హెచ్.సాగర్, నరసింహులు, కొండయ్య, మహమ్మద్ గౌస్, ఆర్.రమణ, బాల ఓబన్న, ప్రసాద్, ఆర్. రాజా, ఎం.గుర్రయ్య, కె.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్ యాజమాన్యం పరిశుభ్రతను పాటించాలి

## - అవగాహన సదస్సులో ఫుడ్ ఇన్స్పెక్టర్ డా.హరిత



కడప టౌన్ , మేజర్ న్యూస్:నగరంలోని మానస ఇన్ హోటల్ నందు హోటల్ యజమానులకు ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ హరిత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో ఏ.ఎఫ్.సి రామ చంద్ర,ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ చైర్మన్ మద్దెల సురేష్ బాబు,కడప జిల్లా హోటల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు లయన్ కె.చిన్నప రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ హోటల్ యజమానులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.మొదట హోటల్స్ ను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు.ఫ్రిజ్ లో పెట్టిన వంటకాలు ఉపయోగించారాదని చెప్పారు.వంటకాలకు వాడే నూనెను చాలా జాగ్రత్తగా ఎప్పటికప్పుడు ఉపయోగించాలన్నారు. డస్ట్ బిన్లు వాడాలని, వంట గదిని, శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.టేస్ట్ కోసం రక రకాల టేస్టింగ్ సాల్ట్ లాంటి పొడులను వాడవద్దని తెలిపారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ చైర్మన్ (అడ్మిన్ ) మద్దెల సురేష్ బాబు మాట్లాడుతూ హోటల్ యాజమాన్యం తన దగ్గరకు వచ్చిన వారికి నాణ్యమైన ఆహారం అంటే మీ కుటుంబాన్ని చూసుకొన్నట్లు చూసుకొని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను చూపించాలని కోరారు.ఫుడ్ మాస్టర్స్ కు, సప్లై చేసే వారికి అనారోగ్యం ఉన్నటలయితే సెలవివ్వాలని చెప్పారు.పాల, ఫుడ్ నాణ్యత కొలిచే మీటర్స్ ఏర్పాటు చేయాలని మానస ఇన్ హోటల్ యజమాని మానస చిన్నపరెడ్డి తెలిపారు.అసిస్టెంట్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర మాట్లాడుతూ ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ ప్రకారం అన్ని పద్ధతులు పాటిస్తూ, నాణ్యత ప్రమాణమైన బోర్డు, హోటల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ అవగాహనా సదస్సులో కడప జిల్లా హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్, సెక్రెటరీ పోతుల వెంకట రామిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎండి ఆజామ్,ట్రెజరర్ కానాల కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చంద్రశేఖర్, ది ఎన్.సి.ఆర్.సి. డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషోర్, వైస్ చైర్మన్ సుబ్బారావు, కోట పాల్గొన్నారు.

# లక్ష్మీపాలెంలో బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా వసంతోత్సవం..

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన పురాతన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం పగలు తీర్థవాసి వసంతోత్సవం కనుల విందుగా జరిగింది శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు గ్రామోత్సవానికి రాగా యువకులు గ్రామస్తులు మహిళలు రంగులు కలిపిన నీళ్లు చల్లుకుంటూ వసంతోత్సవంలో సందడిగా కనిపించారు భక్తులందరూ ఐకమత్యంగా వసంతోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు గ్రామోత్సవం ఆలయం కేరింతర్వాత స్వామివారికి అమ్మవార్లకు చక్రస్థానం చేయించి అనంతరం పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు రాత్రి ఆలయంలో ధ్వజ అవరోహణ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



# ఏ.పి ఫుడ్ సేఫ్టీ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీ

## - ఆహార నాణ్యతా ప్రమాణల పరిశీలన



కురబలకోట,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆహార కమిటీ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి శనివారం కురబల కోట మండలంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న ఆహారం మంచినీరు పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన నాణ్యత మోతాదులను సక్రమంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు తయారు చేసిన భోజనాన్ని పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు.కురబలకోట మండలంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు తయారు చేసిన మధ్యాహ్నం భోజనా సరఫరా ఎలా ఉంది,మెనూ పాటిస్తున్నారా లేదా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పరిశీలించారు.స్టాక్ రిజిస్టరులో మధ్యాహ్న భోజనం నిల్వ వివరాలను పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్ నిర్వహణ బాగుందని మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ద్వారకనాథ్, శ్రీనివాసులు,సీడీపీఓ సుజాత,అంగన్వాడీ సూపెర్వైజర్ చంద్రకాంత, అంగన్వాడీ వర్కర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## 17మందితో బి.మఠం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**– వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు సానా గోవింద్, బుడ్డన బోయిన హరి**

**– నూతన మండల కమిటీ ప్రకటించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్**

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బ్రహ్మంగారిమఠం మండల నూతన కమిటీని 17, మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు జి,శివకుమార్ శనివారం ప్రకటించారు. శనివారం జరిగిన వ్యవసాయ కార్మికసంఘం 6,వ మండల మహాసభలో 17, మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా సానా గోవిందస్వామి అధ్యక్షులుగా బుడ్డన బోయిన హరి ఉపాధ్యక్షులు గండిసునీల్ కుమార్, నారాయణ,చంద్ర బాబు,సహాయ కార్యదర్శులుగా గురయ్య, బాలరాజు, కిరణ్, కమిటీ సభ్యులుగా నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, మహేష్, శేఖర్, రవి, అన్నమయ్య దస్తగిరి లను ఎన్నుకున్నారు.

## పులివెందులలో నాకాబంది

**– 45 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు సీజ్**

**– డీఎస్పీ మురళి నాయక్**



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని శనివారం తెల్లవారుజామున ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిఐలు కానిస్టేబుల్ మూకుమ్మడిగా నగరిగుట్టలో కాటన్ చర్చ్ సేపట్టారు. ఈ కాటన్ చర్చిలో భాగంగా ప్రతి ఇంటిని అణువణున సోదించి రికార్డు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కాటన్ చర్చిల భాగంగా రికార్డ్ లేని 45 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి మురళి నాయక్ వివరించారు. శనివారం డి.ఎస్.పి మురళి నాయక్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజామున పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో పోలీసు బృందలతో కాటన్ చర్చిని ప్రారంభించామని ఈ దాడుల్లో రికార్డు లేని 45 ద్విచక్ర వాహనాలు , రెండు ఆటోలను సీజ్ చేసామన్నారు. ఈ సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, గంజాయి విక్రయించిన, డ్రగ్స్ విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పులివెందుల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కడప గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహిళా శస్త్ర చికిత్స నిపుణులకు ఘన సత్కారం

కడప రిమ్స్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప రిమ్స్ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగంలో మహిళా వైద్యులకు ఘన సత్కారం నిర్వహించారు. జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వినయ్ సార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా జనరల్ సర్జరీ విభాగానికి చెందిన మహిళా శస్త్ర చికిత్స నిపుణులను విభాగం తరపున పూలమాలలు, శాలువాలతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. వైద్య రంగంలో మహిళలు సమర్థంగా సేవలందిస్తూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని డాక్టర్ వినయ్ తెలిపారు. మహిళలు వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తూ రోగుల ఆరోగ్య సంరక్షణలో




ముందుంటున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు, పీజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. మహిళా వైద్యులకు అభినందనలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు.